

మీ సమస్యను
మీడియాకు చెప్పాలని ఉందా?
M.V.S.G.TILAK
M.Sc B.Ed
Uttarandra Regional Bureau Chief
MANAM daily paper AP & TG
journalist.tilak03@gmail.com
Whatsapp :9494524365
Please send ur news items,
we will publish it on our platform.
manamepaper.com
సంప్రదించండి



# మనం
జనంకోసం అక్షర యజ్ఞం...
## ఉమ్మడి ఉత్తరాంధ్ర జిల్లాలు
శనివారం | 21 | మార్చి | 2026 | పేజీలు : 12




2వ పేజీలో

## మాదక ద్రవ్యాల నిర్మూలన, నియంత్రణకు సమిష్టిగా పని చేయాలి

విజయనగరం జిల్లా ఎస్పీ ఎ.ఆర్. దామోదర్


2వ పేజీలో

## పాతపట్నంలో రాజారాణి ఎక్స్ప్రెస్ హాల్ట్.. ఎమ్మెల్యే కృషి ఫలితం ప్రారంభించిన కేంద్ర మంత్రి



2వ పేజీలో

## క్రికెట్ టోర్నమెంట్ లో సిటీ పోలీస్ విజయం


12వ పేజీలో

## ఆర్సిలర్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ప్లాంట్ భూమి పూజ

భద్రతా ఏర్పాట్లను సమీక్షించిన విశాఖ రేంజ్ ఐజీ జిల్లా ఎస్పీ


2వ పేజీలో

## ఆహ్లాదకర వాతావరణంలో గాజువాక ఇఫ్తార్ విందు

చంద్రబాబు నాయకత్వంలో మైనార్టీల
సంక్షేమానికి కొత్త దిశ..ప్రతి వర్గానికి అండగా కూటమి ప్రభుత్వం : పల్లా శ్రీనివాసరావు


2వ పేజీలో

## సింహాచలం దేవస్థానాన్ని సందర్శించిన జమ్మూ కాశ్మీర్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సంజయ్ పరిహార్


5వ పేజీలో

## సందర్శకులకు రక్షిత తాగునీరు

# ఆహ్లాదకర వాతావరణంలో గాజువాక ఇఫ్తార్ విందు



**ఒకటి తరువాయి** **విశాఖపట్నం , మార్చి 20 ( మనం న్యూస్ ) :** గాజువాక క్లబ్ (జగ్గు జంక్షన్ సమీపంలో) వద్ద టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ విందు కార్యక్రమం ఆహ్లాదకర వాతావరణంలో ఘనంగా, కోలాహలంగా జరిగింది. సుమారు 1000 మంది ముస్లిం సోదరులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఆత్మీయంగా కలిసిమెలిసి ఈ పవిత్ర వేడుకను జరుపుకున్నారు. ఇఫ్తార్‌కు ముందు ముస్లిం సోదరులు ఉపవాస దీక్షలో భాగంగా ప్రార్థనలు నిర్వహించి, ఖురాన్ పారాయణం చేశారు. సూర్యాస్తమయం అనంతరం సంప్రదాయ పద్ధతిలో ఖర్జూరం, నీటితో ఉపవాస విరమణ చేసి, ప్రత్యేక నమాజ్ నిర్వహించారు. అనంతరం పరస్పరం శుభాకాంక్షలు పంచుకుంటూ స్నేహభావాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ ముస్లిం సోదరులకు పవిత్ర రంజాన్ మాస శుభాకాంక్షలు తెలిపారు. మైనార్టీల సంక్షేమం, ఆర్థిక స్వావలంభనే లక్ష్యంగా టీడీపీ ప్రభుత్వం ఎప్పటినుంచో పనిచేస్తోందని స్పష్టం చేశారు.

### మైనార్టీ సంక్షేమంలో టీడీపీ ప్రత్యేక చరిత్ర

1983 నుంచి ఇప్పటివరకు దేశంలో ఎక్కడా లేనంతగా ముస్లిం మైనార్టీల సంక్షేమానికి పలు పథకాలు అమలు చేసిన ఘనత టీడీపీ ప్రభుత్వానిదని పల్లా పేర్కొన్నారు. ముస్లిం మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు, ఉర్దూ భాషాభివృద్ధి, ఉర్దూ యూనివర్సిటీ, హజ్ హౌస్‌ల నిర్మాణం, హజ్ యాత్రకు రాయితీలు కల్పించడం వంటి అనేక కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. మైనార్టీ నాయకులను చట్టసభలకు పంపించి వారి గొంతును వినిపించేలా చేసిన పార్టీ టీడీపీదేనని అన్నారు.

### కూటమి ప్రభుత్వంలో మైనార్టీలకు అండగా సంక్షేమం

ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ కూటమి ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి భారీగా నిధులు కేటాయించి ఖర్చు చేస్తోందని పల్లా తెలిపారు. కేవలం 19 నెలల్లోనే ఇమామ్, మౌజమ్‌లకు రూ.180 కోట్లు అందజేసిందన్నారు. మసీదులు, స్మశానాల అభివృద్ధికి నిధులు కేటాయించామని, నేషనల్ మైనార్టీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా రూ.300 కోట్ల రుణాలు అందిస్తున్నామని చెప్పారు. నెల్లూరులో రొట్టెల పండుగకు నిధులు కేటాయించినట్లు తెలిపారు. నూర్ బాషా, దూదేకుల వర్గాల కోసం రూ.100 కోట్లతో కార్పొరేషన్ ఏర్పాటు చేశామని, 27 వేల మంది మైనార్టీ ఆటో డ్రైవర్లకు రూ.41.37 కోట్లు అందజేశామని పేర్కొన్నారు. ఉర్దూ భాషాభివృద్ధికి కృషి చేసిన వారికి అబుల్ కలాం ఆజాద్ అవార్డుల మొత్తాన్ని పెంచినట్లు తెలిపారు.

### భారీ బడ్జెట్ కేటాయింపులు... ప్రతి రంగంలో ప్రాధాన్యం

2025-26లో రూ.5,434 కోట్లు, 2026-27లో రూ.6,090 కోట్లు మైనార్టీ సంక్షేమానికి కేటాయించామని పల్లా తెలిపారు. మైనార్టీ సబ్ ప్లాన్, స్వయం ఉపాధి, హజ్ యాత్ర, ఉర్దూ అకాడమీ, విద్యా అభివృద్ధి, కోచింగ్ కార్యక్రమాలకు ప్రత్యేక నిధులు కేటాయించామని వివరించారు. హజ్ యాత్రికులకు ఆర్థిక సహాయం అందిస్తూ విజయవాడ ఎంబార్కేషన్ పాయింట్ ఏర్పాటు చేయడం వంటి చర్యలు చేపట్టినట్లు తెలిపారు. 'తల్లికి వందనం' ద్వారా లక్షలాది మైనార్టీ విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించామని పేర్కొన్నారు. ఇమామ్‌లను ఖాజీలుగా నియమించే ప్రక్రియ ప్రారంభించామని చెప్పారు.

### జగన్ హయాంలో మైనార్టీలకు ద్రోహం

జగన్ రెడ్డి పాలనలో మైనార్టీ సంక్షేమ పథకాలు పూర్తిగా నిలిచిపోయాయని పల్లా విమర్శించారు. టీడీపీ తీసుకొచ్చిన 11 పథకాలను రద్దు చేసి, షాదీఖానాలు, మసీదులు, ఈద్గాల అభివృద్ధిని నిర్లక్ష్యం చేశారని అన్నారు. ఇమామ్, మౌజమ్‌లకు సరైన నిధులు ఇవ్వలేదని, వక్ఫ్ భూముల ఆక్రమణలను పట్టించుకోలేదని తెలిపారు. వైసీపీ పాలనలో ముస్లింలపై దాడులు జరిగినా చర్యలు తీసుకోలేదని, మైనార్టీల భద్రతను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని పల్లా మండిపడ్డారు.

### మైనార్టీల సాధికారతే లక్ష్యం

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో మైనార్టీల ఆర్థిక, సామాజిక, విద్యా అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని పల్లా స్పష్టం చేశారు. ప్రతి ముస్లిం కుటుంబం అభివృద్ధి చెందేలా, స్వావలంబన సాధించేలా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ముస్లిం మత పెద్దలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు భారీగా పాల్గొన్నారు.

# సింహాచలం దేవస్థానాన్ని సందర్శించిన జమ్మూ కాశ్మీర్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సంజయ్ పరిహార్

**ఒకటి తరువాయి** **సింహాచలం , మార్చి 20 ( మనం న్యూస్ ) :** జమ్మూ కాశ్మీర్ మరియు లడఖ్ హైకోర్టు గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ జస్టిస్ సంజయ్ పరిహార్ శుక్రవారం తన సతీమణితో కలిసి సింహాచలంలోని శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానాన్ని సందర్శించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధికారిక పర్యటనలో భాగంగా ఆయన నేడు స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణానికి చేరుకున్న గౌరవ న్యాయమూర్తి దంపతులకు ఆలయ పర్యవేక్షణ అధికారి కె. వెంకటేశ్వరరావు, పి.ఆర్.ఓ నాయుడు స్వాగతం పలికారు. అనంతరం వారు ఆలయ సంప్రదాయం ప్రకారం స్వామివారి సన్నిధిలోని కప్పస్తంభాన్ని ఆలింగనం చేసుకున్నారు. అనంతరం ప్రధాన ఆలయంలో శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనానంతరం ఆలయ వేద పండితులు జస్టిస్ సంజయ్ పరిహార్ దంపతులకు వేద ఆశీర్వచనం అందజేశారు. ఆలయ అధికారులు వారికి స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి, స్వామివారి ప్రసాదాన్ని మరియు జ్ఞాపికగా స్వామివారి చిత్రపటాన్ని బహూకరించారు.

# మాదక ద్రవ్యాల నిర్మూలన, నియంత్రణకు సమిష్టిగా పని చేయాలి

**ఒకటి తరువాయి** **విజయనగరం ( మనం ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధి ) మార్చి 20 :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు విజయనగరం జిల్లాను గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు. విజయనగరం జిల్లాలో గంజాయి మరియు ఇతర మాదక ద్రవ్యాల నిర్మూలన, నియంత్రణకు పోలీసు, రెవెన్యూతోపాటు ఇతర లైను శాఖలకు చెందిన అధికారులు సమిష్టిగా పని చేయాలని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ మార్చి 20న పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ మరియు జిల్లా కలెక్టరు ఎస్.రామసుందర్ రెడ్డి ఆధ్వర్యంలో నార్కోటిక్ కో-ఆర్డినేషను కమిటీ సమావేశాన్ని జూమ్ కాన్ఫరెన్సు శుక్రవారం నిర్వహించారు. జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ మాట్లాడుతూ జిల్లాలో గంజాయి వినియోగం చాలా వరకు తగ్గిందన్నారు. కానీ, జిల్లా మీదుగా సరిహద్దు రాష్ట్రాలు ఒడిస్సా, చత్తీస్ ఘడ్ నుండి ఇతర రాష్ట్రాలకు అక్రమ రవాణ జరుగుతుందని, వాటి నియంత్రణకు విస్తృతంగా తనిఖీలను ఆకస్మికంగా చేపడుతున్నామన్నారు. అంతేకాకుండా, గంజాయి వినియోగం, అక్రమ రవాణే నియంత్రణే లక్ష్యంగా 'ఆపరేషన్ వజ్ర ప్రహార్' కార్యక్రమంతో ఎంపిక చేసిన గ్రామంలో నెల రోజులపాటు కార్డన్ అండ్ సెర్చ్ తనిఖీలను చేపడుతున్నామన్నారు. ఈగల్ బృందాలు, స్థానిక పోలీసులు తరుచూ స్కూల్స్, కాలేజీలను సందర్శించి, గంజాయి వినియోగం వలన కలిగే అనర్ధాలనువివరిస్తున్నామన్నారు. గంజాయి వినియోగించడం వలన కెరీర్, కుటుంబ బంధాలు ఏవిధంగా నాశనం అవుతాయో, గంజాయితో పట్టుబడితే జైలుపాలై, వారి జీవితాలు ఏవిధంగా నాశనం అవుతాయో, ఆర్థికంగా నష్టపోయి, ఉపాధి కోల్పోయి సమాజంలో ఏవిధంగా చులకనకు గురవుతారో వివరించి, వారిని సన్మార్గంలో నడిపించేందుకు తమవంతుగా అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. మాదక ద్రవ్యాల వలన కలిగే అనర్థాలను ప్రజలకు, యువతకు, విద్యార్థులకు వివరించేందుకు విస్తృతంగా ప్రచారం చేస్తున్నామన్నారు. ప్రతీ రోజూ విద్యాలయాల్లో గంజాయి వలన కలిగే అనర్ధాలను విద్యార్థులుకు వివరించేటట్లు ఆయా కళాశాలల మేనేజ్మెంట్స్ చర్యలు చేపట్టే విధంగా చూడాలన్నారు. వాహనాల నిర్మాణంలో మార్పులు చేస్తూ, గంజాయి అక్రమ రవాణకు పాల్పడేందుకు క్రొత్త వద్దతులను చేపడుతున్నందున రవాణశాఖ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి, ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. డ్రగ్స్ అలవాటుపడిన వ్యక్తులు కొన్ని మత్తు కలిగించే మందులను కొనుగోలు చేసి, వాటిని వినియోగిస్తున్నందున డ్రగ్ కంట్రోల్ అధికారులు మెడికల్ షాపుల్లో విస్తృత తనిఖీలు చేపట్టాలన్నారు. మాదక ద్రవ్యాల వలన కలిగే దుష్ప్రభాలను ప్రజలకు వివరిస్తూనే, మరోవైపు విస్తృతంగా దాడులు నిర్వహించాలన్నారు. ఈ దాడుల్లో పోలీసుశాఖతోపాటు ఎక్సైజ్, జిఆర్పీ, డ్రగ్స్ కంట్రోల్, ఈగల్, రవాణ, ఎడ్యుకేషన్ వంటి ఇతర శాఖలు కూడా భాగస్వాములు కావాలన్నారు. జిల్లాలో గంజాయి వినియోగం తగ్గినప్పటికి కొంతమంది వ్యక్తులు కావాలనే మద్యం సేవించిన వ్యక్తులను కూడా గంజాయి బ్యాచ్ లుగా ముద్ర వేస్తూ, దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. అటువంటి వారిని గుర్తించి, చర్యలు చేపట్టాలన్నారు. గంజాయిని కట్టడి చేసేందుకు జిల్లాలో నిరంతరం పని చేసేందుకు ఐదు పోలీసు చెక్ పోస్టులను ఏర్పాటు చేసామన్నారు. గంజాయి వ్యాపారంతో కూడబెట్టిన నిందితుల ఆస్తులను అటాచ్ చేసామన్నారు. డ్రగ్స్ కు అలవాటుపడిన వ్యక్తులను గుర్తించి, వారికి చికిత్స అందించేందుకు డ్రగ్స్ అడిక్షన్ సెంటర్స్కు తరలించాలన్నారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాల నియంత్రణ, నిర్మూలనకు పోలీసుశాఖ కట్టుబడి ఉందని, జిల్లాను గంజాయి రహితంగా తీర్చిదిద్దేందుకు ఇతర శాఖలు కూడా సమన్వయంతో పని చేయాలని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు ఎస్.రాంసుందర్ రెడ్డి మాట్లాడుతూ - జిల్లాను గంజాయిరహితంగా తీర్చిదిద్దేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలన్నారు. మాదక ద్రవ్యాల వలన కలిగే అనర్ధాలను ప్రజలకు వివరించి, వాటి దుష్ప్రభావాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలోగల అన్ని ప్రభుత్వ, ప్రైవేటు స్కూల్స్, కళాశాలలు, ఇంజనీరింగు, మెడికల్ కాలేజ్లు, ఐటిఐ, పాలిటెక్నిక్ కళాశాలల్లో ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా 927 ఈగల్ టీమ్స్ ను ఏర్పాటు చేసామన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులతో రెగ్యులర్గా సమావేశాలు నిర్వహించి డ్రగ్స్ వినియోగం కలిగే దుష్ప్రభావాలను విద్యార్థులకు, తల్లిదండ్రులకు వివరించాలన్నారు. గంజాయి అక్రమ రవాణ నియంత్రణకు ఆర్టీఎ, పోలీసు, జిఆర్పీ, డ్రగ్ ఇన్స్పెక్టర్లు మరియు ఇతర డిపార్టుమెంట్స్ ఆకస్మికంగా తనిఖీలు చేపట్టాలని అధికారులను జిల్లా కలెక్టరు ఎస్.రామసుందర్ రెడ్డి ఆదేశించారు. ఈ జూమ్ మీటింగులో అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, డిప్యూటీ కమీషనరు మణికుమార్, డిఈఓ మాణిక్యం నాయుడు, డిఎస్పీలు, సీఐలు, ఆర్డీఓలు, వైద్య, ఆర్టీఎ, ఆర్టీసి, మెరైన్, జిఆర్పి, ఫారెస్టు, అగ్రికల్చర్, వివిధ శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పాతపట్నంలో రాజారాణి ఎక్స్ప్రెస్ హాల్ట్..ఎమ్మెల్యే కృషి ఫలితం ప్రారంభించిన కేంద్ర మంత్రి

**ఒకటి తరువాయి** **పాతపట్నం , మార్చి 20 ( మనం న్యూస్ ) :** కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు మరియు పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు పాతపట్నం రాజ్యా రాణి ఎక్స్ప్రెస్ రైలు హాల్ట్ కల్పించడం లో సేవలను జెండా ఊపి ప్రారంభించారు. ఈ రైలు ప్రారంభంతో పాతపట్నం చుట్టుప్రక్కల ప్రాంతాల మధ్య రవాణా సౌకర్యాలు మరింత మెరుగుపడనున్నాయని ఆయన తెలిపారు. ప్రజలకు సౌకర్యవంతమైన, వేగవంతమైన ప్రయాణం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. పాతపట్నం లో జరిగిన కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే మామిడి గోవిందరావు మాట్లాడుతూ భవిష్యత్ లో పాతపట్నం నుండి వారంతపు ఎక్స్ప్రెస్ రైళ్ల నిలుపుదల కు కృషి చెయ్యాలని కోరారు. అనంతరం పాతపట్నం లో ఏర్పాటు చేసిన సభా కార్యక్రమంలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ కీలక హామీలు ఇచ్చారు. దేశంలో ఎక్కడ లేని విధంగా. ఒక జిల్లాలో 45 రోజుల వ్యవధిలోనే ఆరు నూతన హాల్టు ల మంజూరు జరగడం ఆనందంగా ఉందని అన్నారు. మూలపేట పోర్ట్ ఏర్పాటు నేపథ్యంలో ఆ పోర్టుకు ఒరిస్సాను అనుసంధానం చెయ్యడం లో పాతపట్నం స్టేషన్ కీలకంగా మారుతుందని అన్నారు. పాతపట్నం నియోజకవర్గంలో సాగునీరు, త్రాగునీరు ప్రాజెక్టులకు, జల్ జీవన్ మిషన్ కు, కరకట్టల నిర్మాణం కు అధిక కేటాయింపులు జరుగుతున్నాయి అన్నారు. ప్రధాని మోదీ ధీటైన నాయకత్వంతో దేశం అభివృద్ధి వైపు వేగంగా పయనిస్తూ ఉంటే. సర్వనాశనం అయిన రాష్ట్రాన్ని స్వర్ణాంధ్ర వైపు నడిపిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుధని అన్నారు. ఇప్పుడు రాష్ట్రం వైపు పెట్టుబడులు వెతుక్కుని వస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాల్తేర్ రైల్వే డి.ఆర్.ఎమ్ లలిత్, ఖుర్దా డి.ఆర్.ఏం సునీల్, యార్లగడ్డ వెంకన్న చౌదరి, రైల్వే అధికారులు, ఒడిస్సా పర్లాకిమిడి ఎమ్మెల్యే రూపేష్ పాణిగ్రహి,కూటమి శ్రేణులు, స్థానికులు పాల్గొన్నారు.

# క్రికెట్ టోర్నమెంట్ లో సిటీ పోలీస్ విజయం

**ఒకటి తరువాయి** **విశాఖపట్నంలో ( మనం ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధి ) మార్చి 20 :** వీడిసిఎ నిర్వహిస్తున్న ఇన్స్టిట్యూషనల్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ లో శుక్రవారం సిటీ పోలీస్ మరియు ఇన్స్టిట్యూషన్ కు జరినటువంటి మ్యాచ్ లో తోలుత బ్యాటింగ్ చేసిన సిటీ పోలీస్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 243 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్ కు దిగినటువంటి సన్ ఇన్స్టిట్యూషన్స్ టీమ్ 15.4 ఓవర్లలో 130రన్స్ కు అలౌట్ కావడంతో వైజాగ్ సిటీ పోలీసు జట్టు 113 పరుగులు తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన వైజాగ్ సిటీ పోలీస్ జట్టులో వి. త్రినాధ్ 46 బంతుల్లో 109(15ం4, 5ం6) పరుగులుచేశారు. సన్ ఇన్స్టిట్యూషన్ టీంలో కే. యువ తేజ మూడు వికెట్లు



తీసాడు. అనంతరం బ్యాటింగ్ కు దిగిన సన్ ఇన్స్టిట్యూషన్స్ టీమ్ లో రోహిత్ 39 పరుగులు, ఎస్.కృష్ణ 33 పరుగులు చేశారు, సిటీ పోలీస్ టీమ్ లో కే. శివ కేశవ ఐదు వికెట్లు(5/26), టి. ఉమా మహేశ్వర రావు (4/27)ం తీసి టీమ్ విజయంలో కీలక పాత్ర పోషించారు.

## రావికమతంలో గ్యాస్ కొరత.. యజమానికి వినియోగదారుల స్ట్రాంగ్ వార్నింగ్




**రావికమతం, మార్చి 20 ( మనం న్యూస్ ) :** రావికమతం మండలం రావికమతం గ్రామంలో గత వారం రోజులుగా గ్యాస్ సిలిండర్ల కొరత తీవ్రంగా కొనసాగుతోంది. ఈ సమస్యపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్న వినియోగదారులు గ్యాస్ ఏజెన్సీ యజమానికి స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. శుక్రవారం ఉదయం 7 గంటల నుంచే రోడ్డుపై పడికాపులు కాస్తూ గ్యాస్ కోసం వేచిచూస్తున్నామని, సరఫరా ఎప్పుడు జరుగుతుందో చెప్పే పరిస్థితి కూడా లేదని వినియోగదారులు వాపోయారు. తక్షణమే గ్యాస్ సరఫరా సక్రమంగా చేయకపోతే ఆందోళనలు, నిరసనలు చేపడతామని హెచ్చరించారు. ఇప్పటికైనా యజమాని స్పందించి సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

# గంజాయి అక్రమ రవాణా కేసులో నిందితుడికి 10 ఏళ్ల కఠిన కారాగార శిక్ష,లక్ష రూపాయల జరిమానా

- చోడవరం తొమ్మిదవ అదనపు జిల్లా కోర్టు తీర్పు



**చోడవరం, మార్చి 20 ( మనం న్యూస్ ) :** మార్చి 20, జిల్లా పోలీస్ యంత్రాంగం గంజాయి మాఫియాపై సాగిస్తున్న పోరాటంలో మరో కీలక విజయం నమోదైంది. 2015లో చోడవరం పోలీస్ స్టేషన్ పరిధిలో పట్టుబడిన భారీ గంజాయి రవాణా కేసులో నిందితుడికి శిక్ష పడేలా చేయడంలో పోలీసులు మరియు ప్రాసిక్యూషన్ విభాగం విజయం సాధించాయి. దీని పై జిల్లా ఎస్పీ శ్రీ తుహిన్ సిన్హా ఐపీఎస్ కేసు వివరాలను వెల్లడించారు. చోడవరంలోని తొమ్మిదవ అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి ఎం.హరి నారాయణ ఈ కేసులో శుక్రవారం కీలక తీర్పును వెల్లడించారని తెలియజేశారు. విజయనగరం జిల్లా కు చెందిన నిందితుడు (ఏ1) కోరుకొండ అప్పల పాత్రుడు ఏ రాజు (32) నేరానికి పాల్పడినట్లు ప్రాసిక్యూషన్ సమర్పించిన సాక్ష్యాధారాల ద్వారా నిరూపితమైంది. ఈ మేరకు వాదోప వాదనల అనంతరం జిల్లా కోర్టు న్యాయమూర్తి నిందితుడికి, 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష,రూ.1,00,000/- జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారన్నారు. జరిమానా చెల్లించని యెడల అదనంగా మరో 2 ఏళ్ల సాధారణ జైలు శిక్ష అనుభవించాలని ఆదేశించారని తెలిపారు. వివరాల్లో కి వెళితే, 2015 జూలై 16న చోడవరం గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ వద్ద అప్పటి సబ్-ఇన్‌స్పెక్టర్ బి.రమణయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన తనిఖీల్లో లారీ మరియు మోటార్ సైకిల్ పై తరలిస్తున్న 175 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో మొత్తం ఆరుగురు నిందితులపై ఎన్.డి.పి.ఎస్. చట్టం కింద కేసు నెం 102/2015) నమోదు చేశారు. పరారీలో ఉన్న రెండో నిందితుడు (ఏ2) కిల్లో బాబురావు పై నాన్ బెయిల్ వారెంట్ పెండింగ్‌లో ఉన్నందున, అతని కేసును వేరు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ కేసులో నిందితుడికి శిక్ష పడేలా సమర్థవంతంగా వాదనలు వినిపించిన అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ చీపురుపల్లి సూర్యనారాయణ, కోర్టు విచారణలో కీలక పాత్ర పోషించిన కోర్టు మానిటరింగ్ సెల్ సిబ్బందిని, అప్పటి దర్యాప్తు అధికారి సహా చోడవరం పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ప్రత్యేకంగా అభినందించారు.

నిందితులకు శిక్ష పడేలా చేయడంలో పోలీసుల అంకితభావం మరియు న్యాయ విభాగంతో సమన్వయం ఎంతో గొప్పదని ఎస్పీ కొనియాడారు. గంజాయి అక్రమ రవాణాకు పాల్పడే వారిపై ఉక్కుపాదం మోపుతామని వారు హెచ్చరించారు.

# ఘనంగా ఉగాది సంబరాలు




**ఆనందపురం, మార్చి 20 ( మనం న్యూస్ ) :** ఆనందపురం ప్రెస్ క్లబ్ (ఆనందపురం మండల పాత్రికేయుల సంక్షేమ సంఘం) ఆధ్వర్యంలో గురువారం ఆనందపురం కూడలి వేములవలసలోని ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ సభ్యులందరికీ శ్రీ పరాభవ నామ సంవత్సరానికి సంబంధించిన గంటల పంచాంగం, మిఠాయిలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దబ్బీరు విజయ్ కుమార్ మాట్లాడుతూ ఆనందపురం మండలంలో ప్రెస్ క్లబ్ ఏర్పాటు తర్వాత తొలిసారిగా తెలుగు సంవత్సరాది వేడుకలను జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. జర్నలిస్టుల సమస్యలను ప్రజా ప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం కోసం కృషి చేస్తామని పేర్కొన్నారు.ప్రధాన కార్యదర్శి దొంతల చిన శ్రీను మాట్లాడుతూ జర్నలిస్టులు ఐక్యంగా ఉండాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. కష్టసుఖాల్లో పరస్పరం తోడ్పడుతూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.కోశాధికారి రౌతు నాగరాజు మాట్లాడుతూ ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య జర్నలిస్టులు వారధిలా పనిచేస్తున్నారన్నారు.సమాజంలో పాత్రికేయుల పాత్ర అత్యంత కీలకమని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఎరుకొండ అప్పలరాజు, కార్యదర్శి దళాయి శివ, సహాయ కార్యదర్శి బోనెల గురువులు, సభ్యులు మతికాన నారాయణరావు, పాండ్రంకి ప్రసాద్, తూర్పాటి నరసింహామూర్తి, ఉప్పాడ నవీన్, వెన్ని అప్పలరాజు, బంక శంకర్రావు, ముడసల శీను తదితరులు పాల్గొన్నారు.

# పంచాంగ శ్రవణం తో ఆధ్యాత్మిక వాతావరణం



**ఆనందపురం, మార్చి 20 ( మనం న్యూస్ ) :** తెలుగు నూతన సంవత్సర ఆరంభాన్ని సూచించే ఉగాది పండుగను పెద్దిపాలెం గ్రామంలో అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక ఉత్సాహంతో నిర్వహించారు. గ్రామంలోని శ్రీ రామాలయంలో ప్రత్యేక పూజలు, పంచాంగ పఠనం నిర్వహించగా ఆలయం భక్తులతో కళకళలాడింది.ఉదయం నుంచే గ్రామ ప్రజలు ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకుడు నరేష్ సంప్రదాయ పద్ధతిలో పంచాంగ పఠనం నిర్వహించి, కొత్త సంవత్సరానికి సంబంధించిన ఫలితాలను భక్తులకు వివరించారు. భక్తులు ఆసక్తిగా వింటూ రాబోయే సంవత్సరంపై కొండంత ఆశలు నింపుకున్నారు.ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఉప్పాడ అప్పారావు భక్తులతో కలిసి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అలాగే మాజీ ప్రభుత్వ న్యాయవాది మరిపిల్ల చిన్నయ్య పాత్రుడు అధ్యక్షతన సభ నిర్వహించారు.నీటి సంఘం మాజీ అధ్యక్షుడు కూరాకుల వెంకటేష్, విద్యావేత్త భావిశెట్టి రాజు, ప్రముఖ వ్యాపారవేత్తలు చెన్నా రామారావు, సత్యనారాయణ, వెంకటేష్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఇంకా నీటి సంఘం వైస్ చైర్మన్ ముదిలి చెన్నయ్య పాత్రుడు, కూటమి నాయకులు మరుపిల్లి ప్రసాద్ రావు తదితరులు పాల్గొని గ్రామ ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.వేడుకల సందర్భంగా ఆలయ ప్రాంగణం మొత్తం పూలతో అలంకరించగా, భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. గ్రామంలో ఎక్కడ చూసినా పండుగ వాతావరణం నెలకొని, చిన్నా పెద్దా అందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ ఉగాది వేడుకలు గ్రామంలో ఐక్యతను, సాంప్రదాయాలను ప్రతిబింబిస్తూ విజయవంతంగా ముగి సాయి.

# ముత్యాలమ్మ తల్లి తీర్థ మహోత్సవాలకు కమిటీ ఎన్నిక





**చింతపల్లి , మార్చి 20 ( మనం న్యూస్ ) :** అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి గ్రామ దేవతగా భక్తుల ఆరాధనలందుకుంటున్న శ్రీ శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి ఆలయానికి సంబంధించిన తీర్థ మహోత్సవాల నిర్వహణకు నూతన కమిటీని గ్రామ పెద్దలు, భక్తులు శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగా పసుపులేటి వినాయకరావు, కార్యదర్శులుగా దురియా హేమంత్ కుమార్,పోతురాజు బాలయ్య, వ్యవస్థాపక కార్యదర్శిగా పెదిరెడ్ల భేతాళుడు నియమితులయ్యారు.కాగా గ్రామంలో తరతరాలుగా కొనసాగుతున్న ఆనవాయితీ ప్రకారం ప్రతి సంవత్సరం శ్రీ శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి తీర్థ మహోత్సవాలను ఎంతో ఘనంగా నిర్వహించడం జరుగుతోంది. ఈ మహోత్సవాలకు చుట్టుపక్కల గ్రామాల నుంచే కాక ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వచ్చి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించడం విశేషం.ఈ ఏడాది శ్రీ శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి తీర్థ మహోత్సవాలను ఏప్రిల్ 14 నుండి 17వ తేదీ వరకు వైభవంగా నిర్వహించాలని కమిటీ నిర్ణయించింది. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, హోమాలు, గ్రామోత్సవాలు, సాంప్రదాయ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.మహోత్సవాల విజయవంతమైన నిర్వహణ కోసం కమిటీ సభ్యులు ముందస్తుగా ఏర్పాట్లు ప్రారంభించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, ప్రసాదం, పారిశుద్ధ్యం, భద్రత వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. గ్రామ ప్రజలు, యువత, మహిళలు కలిసి ఉత్సవాలను విజయవంతం చేయాలని కమిటీ పిలుపునిచ్చింది.

# ఆపరేషన్ వజ్రపహార్‌లో మెగా కార్డన్ డే కందులగాదిలో విస్తృత తనిఖీలు






**చింతపల్లి, మార్చి 20 ( మనం న్యూస్ ) :** ఆపరేషన్ వజ్రపహార్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన మెగా కార్డన్ డే సందర్భంగా శుక్రవారం చింతపల్లి మండలం కందులగాది గ్రామంలోపోలీసులు విస్తృత తనిఖీలు చేపట్టారు. చింతపల్లి ఏఎస్పీ నవజ్యోతి మిశ్రా ఆధ్వర్యంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం.వినోద్ బాబు, ఎస్‌ఐ జి. వీరబాబు మరియు పోలీస్ సిబ్బంది ఈ తనిఖీలను నిర్వహించారు.ఈ ఆపరేషన్‌లో భాగంగా 20 వాహనాలు, 80 ఇళ్లను తనిఖీ చేయగా, సరైన పత్రాలు లేని 7 వాహనాలను గుర్తించారు. అలాగే పాత కేసులు ఉన్న 10 మంది ముద్దాయిలను గుర్తించి, రౌడీషీటర్లు మరియు అనుమానిత వ్యక్తులను అక్కడికక్కడే పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించారు. సత్ప్రవర్తనతో మెలగాలని వారికి సూచించారు.ఈ సందర్భంగా పోలీస్ అధికారులు ప్రజలకు మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే ఆరోగ్య, సామాజిక మరియు చట్టపరమైన దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. గంజాయి తదితర మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును దెబ్బతీస్తుందని, కుటుంబాలపై తీవ్ర ప్రభావం చూపుతుందని వివరించారు.ప్రజలు తమ పరిసరాల్లో గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే ఏపీ ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972కు సమాచారం అందించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా పోలీసులు, సిబ్బంది, స్థానిక ప్రజలు కలిసి మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడాలని 'ఆపరేషన్ వజ్రపహార్' ప్రతిజ్ఞ చేశారు.

# రంజాన్ పండగ మతసామరస్యానికి ప్రతీక

## – విజయనగరం 1 వ పట్టణ సిఐ ఆర్.వి.కే చౌదరి





**విజయనగరం ( మన ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధి ) మార్చి 20 :** రంజాన్ పండగ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎ.ఆర్ దామోదర్, ఆదేశాలతో విజయనగరం 1 వ పట్టణ పోలీస్ స్టేషన్ సి.ఐ, ఆర్.వి.కే చౌదరి శుక్రవారం నాడు పట్టణంలో ముస్లిం సోదరులు, మత పెద్దలతో సమావేశం ఏర్పాటుచేసారు. ఈ సందర్భంగా సి ఐ మాట్లాడుతూ – రంజాన్ పండగను మత సామరస్యానికి ప్రతీకగా జరుపుకుంటారని, రంజాన్ పండుగను అందరూ సౌహార్దంతో, పరస్పర గౌరవంతో, శాంతియుతంగా జరుపుకోవాలని సూచించారు. మత పెద్దలు, స్థానికులు శాంతి కమిటీలను ఏర్పాటు చేసుకొని, ఎటువంటి తగాదాలు జరగకుండా శాంతి కమిటీలు, మత పెద్దలు బాధ్యత వహించాలన్నారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు గమనించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. మతాల మధ్య విద్వేషాలు సృష్టించే అసాంఘిక శక్తులు పంపే సందేశాలు, సోషల్ మీడియా వదంతులు, అసత్య ప్రచారాలను నమ్మవద్దన్నారు. మతపరమైన కార్యక్రమాలు నిర్వహించే సమయంలో అనుమతులు తీసుకొని పోలీసు వారి సూచనలను తప్పకుండా పాటించాలన్నారు ఏదైనా సమస్య తలెత్తితే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లేదా డయల్ 100/112 కు సమాచారం అందించాలన్నారు. అనంతరం సి ఐ ముస్లిం సోదరులకు, మత పెద్దలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ కట్టుదిట్టమైన చర్యలు చేపట్టిందని, ప్రజలు కూడా పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విజయనగరం 1 వ పట్టణ ఎస్ఐలు ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది మరియు ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఏకలవ్య పాఠశాలలో మహిళల భద్రత, సైబర్ నేరాలపై అవగాహన..చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి : ఎస్ఐ సురేష్




**డుంబ్రిగుడ, మార్చి 20 ( మనం న్యూస్ ) :** విద్యార్థులంతా మహిళల భద్రత, సైబర్ నేరాలపై అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండాలని మండల పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ ఎల్ సురేష్ సూచించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ అమిత్ బర్ధర్ ఆదేశాల మేరకు శుక్రవారం ఇక్కడి ఏకలవ్య పాఠశాల కళాశాలలో మహిళల భద్రత, సైబర్ నేరాల నియంత్రణపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ ఎల్ సురేష్ మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో మహిళలపై అనేక అఘాయిత్యాలు జరుగుతున్నందున మహిళలు ధైర్యంగా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే సైబర్ నేరగాళ్లు సెల్ ఫోన్లకు వివిధ సందేశాలు పంపి ఓటిపి చెప్పండని తెలియని వ్యక్తుల నుంచి కాల్స్ వస్తె ఎవ్వరికీ ఎటువంటి ఓటిపి చెప్పవద్దని చెప్పారు. అలాగే సే నోటు డ్రగ్స్ పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా రాబోయే వేసవి సెలవుల్లో ఇంటి బాట పట్టిన విద్యార్థినులు విద్యార్థులు చెడు వ్యసనాలకు దృష్టి సాధించకుండా ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నిశ్చితార్థ వేడుకల్లో సిరి సహస్ర సందడి



**ఆనందపురం , మార్చి 20 ( మనం న్యూస్ ) :** భీమిలి నియోజకవర్గంలోని పద్మనాభం మండలం, పాండ్రంకి పంచాయతీ పరిధిలోని ఏనుగులపాలెం గ్రామంలో కొట్యాడ బంగారు నాయుడు, రమణమ్మ దంపతుల కుమార్తె చి.వి. సాయి కుమారి నిశ్చితార్థ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. బంధుమిత్రులు, గ్రామస్థుల మధ్య సాంప్రదాయబద్ధంగా జరిగిన ఈ వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో సాగాయి. వారి ఆహ్వానం మేరకు ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ ఛైర్పర్సన్, వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు, భీమిలి నియోజకవర్గం సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) కుమార్తె, చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరి సహస్ర హాజరై వధూ వరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో ఆత్మీయంగా ముచ్చటించి ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గ ప్రచార కమిటీ అధ్యక్షులు ఇల్లాపు జగన్, ప్రజా ప్రతినిధులు, స్థానిక ప్రముఖులు, చిన్న శ్రీను సోల్జర్స్ సభ్యులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.

# చిలకలగడ్డ ఆశ్రమ పాఠశాలను సందర్శించిన ఎస్ఎస్ఎ ఏపీసి డా,స్వామి నాయుడులి



**అనంతగిరి , మార్చి 20 ( మనం న్యూస్ ) :** జిల్లా సమగ్ర శిక్ష ఏపీసి డా,స్వామి నాయుడు చిలకలగెడ్డ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో సందర్శించి పదవ తరగతి విద్యార్థులతో కలిసి మాట్లాడుతూ మీభవిష్యత్తుకు పదవ తరగతి పరీక్షలు తొలిమెట్టుని పరీక్షలు రాసి మంచి ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. అనంతరం జరుగుతున్న పిఎంశ్రీ పనులను పరిశీలించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్బారి సైమన్,ఉపాధ్యాయులతో సమావేశమయ్యారు సమావేశంలో ఉపాధ్యాయులకు విద్యా విషయాలపై దిశా నిర్దేశం చేశారుఉపాధ్యాయులు ప్రాజెక్టు అధికారి వారికి కనీస సౌకర్యాలు లేనటువంటి పాఠశాలలు మండలం లో నెలకొని ఉన్నాయి వాటికి సౌకర్యాలు కల్పించవలసిందిగా విన్నవించారు. సానుకూలంగా స్పందించిన అధికారి వారు త్వరలోనే సౌకర్యాలు కల్పిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు నారాజి మల్లేశ్వరరావు శెట్టి రాం బాబు పాఠశాల ఉపాధ్యాయుల బృందం తదితరులు పాల్గొన్నారు.

# తిప్పల నాగిరెడ్డి కి ఘన సత్కారం



**గాజువాక, మార్చి 17 ( మనం న్యూస్ ) :** వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పొలిటికల్ అడ్వైజరీ కమిటీ సభ్యునిగా నియమితులైన మాజీ శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి,గాజువాక నియోజకవర్గం సమన్వయకర్త తిప్పల శ్రీనివాస్ దేవన్ రెడ్డిలను విశాఖ జిల్లా శిష్ఠకరణ విభాగం నాయకులు మర్యాదపూర్వకంగా కలుసుకుని అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా విశాఖ జిల్లా శిష్ఠకరణ విభాగం అధ్యక్షులు మానాపురం శ్రీనివాస్ పట్నాయక్, 86వ వార్డు అధ్యక్షులు చేగొండి శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు వెలుగుల పరుశురాముడు, ఉపాధ్యక్షులు భూపతిరాజు శ్రీనివాస్ రాజు, చిట్టి బాలకృష్ణ, మాటూరి శ్రీనివాసరావు, గుండాసు రాజు, తోట వెంకట్రావు, మండా మోహన్, వాణిజ్య విభాగం అధ్యక్షులు రామకృష్ణ, ఫణీంద్ర, హరి, ఆనంద్, స్వరూప్ తదితరులు పాల్గొన్నారు. నాయకులు సాలువాలు, గజమాలతో సత్కరించి తమ శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ సందర్భంగా తిప్పల నాగిరెడ్డి పార్టీకి మరింత సేవ చేసి, భవిష్యత్తులో ఇంకా ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో నిర్వహించబడగా, నాయకుల మధ్య ఐక్యత, అభిమానం స్పష్టంగా కనిపించింది.

# చోరీ కేసులో బాలుడు అరెస్ట్ 3 తులాలు బంగారం ఆస్తి పూర్తి రికవరీ






**గొలుగొండ , మార్చి 20 ( మనం న్యూస్ ) :**గొలుగొండ మండలం జి.కొత్తూరు గ్రామంలో జరిగిన చోరీ కేసును పోలీసులు వేగంగా ఛేదించారు. నర్సీపట్నం రూరల్ సీఐ రేవతమ్మ ఎస్ ఐ రామారావు ఆధ్వర్యంలో గొలుగొండ పోలీస్ స్టేషన్లో శుక్రవారం విలేకరుల సమావేశంలో దొంగతనం కేసు పై వివరాలు వెల్లడించారు..ఇంట్లో లేని సమయంలో బంగారం, వెండి ఆభరణాలు మరియు నగదు దొంగిలించిన ఘటనపై కేసు నమోదు చేసి ప్రత్యేక బృందాలు దర్యాప్తు చేపట్టాయి. జి.కొత్తూరు జంక్షన్ వద్ద వాహన తనిఖీల్లో అనుమానితంగా ప్రవర్తించిన 17 ఏళ్ల బాలుడిని అదుపులోకి తీసుకుని విచారించగా నేరాన్ని ఒప్పుకున్నాడు. అతని వద్ద నుంచి సుమారు 32.42 గ్రాముల బంగారం, వెండి ఆభరణాలు, రూ.75,820 నగదు కలిపి రూ.5 లక్షల విలువైన ఆస్తిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ప్రజలు అపరిచితులను ఇంటికి అనుమతించవద్దని పోలీసులు సూచించారు.

# చింతూరు శివపార్వతుల ఆలయంలో భక్తుల రద్దీ , ఉగాది సందర్భంగా విశేష పూజలు, అర్చనలు



**చింతూరు , మార్చి 17 ( మనం న్యూస్ ) :** చింతూరులో ఉగాది పండుగ సందర్భంగా శబరి నది ఒడ్డున వెలిసిన శివపార్వతుల ఆలయానికి భక్తులు భారీగా తరలివచ్చారు. విశేషమైన రోజు కావడం వలన తెల్లవారుజామున నుంచే గ్రామాల నుంచి, పరిసర ప్రాంతాల నుంచి భక్తులు వచ్చి పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. గుడి ప్రాంగణం అంతా భక్తులతో నిండిపోయి ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన పూజారి కలగా ప్రసాద్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించి, ఉగాది ప్రసాదం భక్తులకు పంపిణీ చేశారు. భక్తులందరికీ ఆశీర్వచనం అందిస్తూ భక్తులకు ఈ ఆలయం యొక్క విశిష్టతను తెలియపరుస్తూ ఇక్కడ మనస్ఫూర్తిగా కోరుకున్న కోరికలు త్వరగా నెరవేరుతాయని ప్రజలు నమ్ముతారని, అందుకే సుదూర ప్రాంతాల నుంచి కూడా భక్తులు పెద్ద ఎత్తున వస్తారని ఇక్కడ జరిగే చండీ హోమంలో పాల్గొంటే విశేషమైన ఫలం లభిస్తుందని, కొత్త సంవత్సరంలో అందరికీ మంచి జరగాలని, పంటలు బాగా పండాలని, ప్రజలు సుఖశాంతులతో ఉండాలని శివపార్వతులు ఆశీర్వదిస్తారని పూజారి తెలిపారు. భక్తులు కూడా కుటుంబ సమేతంగా వచ్చి, పూజలు చేసి, ప్రసాదం తీసుకుని ఆనందంగా తిరిగి వెళ్లారు. ఉగాది సందర్భంగా ఈ గుడి వద్ద భక్తి, ఆనందంతో పండుగ వాతావరణం కనిపించింది.ఉగాది రోజు కావడంతో అభిషేకాలు, అర్చనలు, మంత్రోచ్చారణలు నిర్వహించడంతో గుడి చుట్టూ భక్తి వాతావరణం మరింత పెరిగింది. గ్రామీణ ప్రాంతానికి చెందిన ఈ ఆలయం ఆధ్యాత్మిక శోభతో కళకళలాడింది.

## పల్లెటూరులో వంట గ్యాస్ కు అవస్థలు

- నల్ల బజారుకు తరలిపోతున్న వంటగ్యాస్ ....

- కృత్రిమ కొరత సృష్టిస్తున్న గ్యాస్ డీలర్లు ... -

ఆందోళన లో వినుయోగదారులు



**చోడవరం , మార్చి 20 ( మనం న్యూస్ ) :** మార్చి 20, చోడవరం చుట్టుపక్కల గ్రామాల్లో వంటగ్యాస్ వినియోగదారులకు స్థానిక డీలర్లు చుక్కలు చూపిస్తున్నారు చోడవరం ప్రజల అవసరాలను తీర్చేందుకు ఇద్దరు హెచ్పీ గ్యాస్ డీలర్లు ఉన్నప్పటికీ సకాలంలో వంట గ్యాస్ అందక, మహిళలు వినియోగదారులు నానా ఇబ్బందులు పడుతున్నారు. నల్ల బజారులో డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ 1500 నుండి 2000వరకు అమ్ముకుంటూ వినియోగదారులను నిబంధనల పేరుతో ఇబ్బందులకు గురి చేస్తున్నారు. వాస్తవానికి గ్యాస్ నిల్వలు ఉన్నప్పటికీ కృత్రిమ కొరత సృష్టిస్తూ హెచ్.పీ గ్యాస్ డీలర్లు నల్ల బజారులో అధిక రేట్లకు అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు దీనిపై సివిల్ సప్లై అధికారులకు గ్యాస్ డీలర్ల పై ఫిర్యాదులు అందుతున్నప్పటికీ, చర్యలు తీసుకోవడంలో వెనుకడు గు వేస్తున్నారు. డీలర్లు మాత్రం ఇష్టారాజ్యంగా,..... పోలీస్ రక్షణలో... యదేచ్చగా అమ్మేసు కుంటున్నారు. దీనిపై తక్షణమే గ్యాస్ కంపెనీ అధికారులు, స్థానిక రెవెన్యూ అధికారులు... డీలర్లపై చర్యలు తీసుకొని ప్రజా అవసరాలకు సరిపడా గ్యాస్ సక్రమంగా సరఫరా జరిపించవలసిందిగా మహిళలు, ప్రజా సంఘాల వారు విజ్ఞప్తి చేస్తున్నారు.



గ్రామాల్లో వంటగ్యాస్ తిప్పలు

## 50 కేజీల గంజాయి స్వాధీనం..ఇరువురి అరెస్ట్

- జిల్లాలో సాగు లేదని స్పష్టం చేసిన డీఎస్పీ ఆర్.అభిషేక్






**ముంచంగిపుట్ , మార్చి 20 ( మనం న్యూస్ ) :** అల్లూరి సీతారామరాజు జిల్లాలో గంజాయిని పూర్తిగా నిర్మూలించాలనే జిల్లా పోలీసు సూపరింటెండెంట్ ఆదేశాల మేరకు చేపట్టిన ఆపరేషన్ వజ్రప్రహార్' లో భాగంగా, శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో పాడేరు డీఎస్పీ అభిషేక్ కీలక వివరాలు వెల్లడించారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో ప్రస్తుతం ఎక్కడా గంజాయి సాగు లేదని, అయితే అంతర్రాష్ట్ర స్మగ్లర్లు మన జిల్లా సరిహద్దులను కేవలం రవాణా మార్గంగా వాడుకుంటున్నారని ఆయన స్పష్టం చేశారు. గురువారం సాయంత్రం ముంచింగిపుట్టు ఎస్.ఐ సిబ్బంది లబ్బురు జంక్షన్ వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా, బైక్‌పై పారిపోవడానికి ప్రయత్నించిన నరసింగ్ ఏ-2 అనే వ్యక్తి ని చాకచక్యంగా పట్టుకోగా, అతని సమాచారం మేరకు జోలపుట్టు సమీపంలో భీమా ఏ-1 అనే వ్యక్తిను అదుపులోకి తీసుకోని కోర్టులో హాజరుపర్చి విశాఖపట్నం సెంట్రల్ జైలు కి పంపిశీచడం జరిగిందని తెలిపారు. వీరి విచారణలో ఒడిశాలోని పనసపుట్టు, జనబ,జంత్రి,తాబేరు పరిసర ప్రాంతాలలో నుండి గంజాయిని సేకరించి, అక్కడి నుండి ముంచింగిపుట్టు మండలంలోని బుంగపుట్టు మరియు లబ్బురు గ్రామాల మీదుగా జోలపుట్టును కేంద్రంగా చేసుకుని, అక్కడి నుండి ఒడిశాలోని జైపూర్ కు అక్రమంగా తరలిస్తున్నట్లు నిందితులు తెలిపారు.జైపూర్ కేంద్రశీ గా ఈ అక్రమ గంజాయి వ్యాపారము సాగుతుంది.నిందితుల నుండి 50 కేజీల గంజాయి, రెండు మోటార్ సైకిళు మరియు రెండు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నామని, పొరుగు రాష్ట్ర అధికారుల సమన్వయంతో ఇలాంటి రవాణా నెట్‌వర్క్‌లపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పాడేరు డీఎస్పీ ఆర్ అభిషేక్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ అభిషేక్ ముంచంగిపుట్టు ఎస్సై పి నాని పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కృత్రిమ కొరత సృష్టిస్తున్న భారత్ గ్యాస్ డీలర్లు

- నల్ల బజారులో 1500/ నుండి 3000/ రూపాయలకు అమ్మకాలు ఆందోళనలో వినుయోగదారులు

**అరకులోయ, మార్చి 20 ( మనం న్యూస్ ) :** ప్రముఖ పర్యాటక కేంద్రమైన ఆంధ్రాఊటీ అందాల అరకులోయ నియోజకవర్గం పరిధిలో వంట గ్యాస్ సిలిండర్ల పై ప్రజలు అవస్తలు,నల్లబజారులో తరలిపోతున్న వంట గ్యాస్ సిలిండర్ల,ఒక సిలెండర్కు 1500/ నుండి 3000/ రూపాయలకు అమ్మకాలు జరుపుతున్నారని వినియోగదారులు గగ్గోలు.అరకులోయ గ్రామస్తులకు వంటగ్యాస్ వినియోగదారులకు భారత్ గ్యాస్ డీలర్లు చుక్కలు చూపిస్తున్నారనీ అరకులోయ నియోజకవర్గం ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల అవసరాలను తీర్చేందుకు ఇద్దరు భారత్ గ్యాస్ డీలర్లు ఉన్నప్పటికీ సకాలంలో వంట గ్యాస్ అందక, మహిళలు వినియోగదారులు ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారనీ పలువురు విచారం వ్యక్తం చేస్తున్నారు. నల్ల బజారులో డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ 1500/ నుండి 3000/ వరకు అమ్ముకుంటూ వినియోగదారులను నిబంధనల పేరుతో ఇబ్బందులకు గురి చేస్తున్నారనీ అవేదన వ్యక్తం చేస్తున్నారు. వాస్తవానికి గ్యాస్ నిల్వలు ఉన్నప్పటికీ కృత్రిమ కొరత సృష్టిస్తున్నారని,భారత్ గ్యాస్ డీలర్లు నల్ల బజారులో అధిక రేట్లకు అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నారనీ, దీనిపై సివిల్ సప్లై అధికారులకు గ్యాస్ డీలర్ల పై ఫిర్యాదులు అందుతున్నప్పటికీ, చర్యలు తీసుకోవడంలో వెనుకడుగు వేస్తున్నారనీ అరకులోయ నియోజకవర్గం ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. డీలర్లు మాత్రం ఇష్టారాజ్యంగా... యదేచ్చగా గ్యాస్ సిలిండర్ల అమ్మేసుకుంటున్నారనీ. దీనిపై గ్యాస్ కంపెనీల అధికారులు, స్థానిక రెవెన్యూ అధికారులు,సివిల్ సప్లై అధికారులు... డీలర్లపై తక్షణమే చర్యలు తీసుకొని ప్రజా అవసరాలకు సరిపడా గ్యాస్ సక్రమంగా సరఫరా జరిపించవలసిందిగా మహిళలు, ప్రజా సంఘాలు,గ్యాస్ వినియోగదారులు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఆసరాడ గ్రామ భూవివాదం పరిష్కారం

- సర్వే అనంతరం పేరుమార్పుకు చర్యలు :తహసీల్దార్ అన్నాజీరావు



**గూడెంకొత్తవీధి , మార్చి 20 ( మనం న్యూస్ ) :** మండలంలో ఆసరాడ గ్రామానికి సంబంధించిన భూవివాదం సఖ్యంగా పరిష్కారమైంది.దేశగిరి నారాయణమ్మ, బలయ్యపడల్ మధ్య కొనసాగుతున్న ఈ వివాదంపై గూడెంకొత్తవీధి తహసీల్దార్ అన్నాజీ రావు ఆధ్వర్యంలో మండల స్థాయి సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జీకేవీది సబ్ ఇన్స్పెక్టర్ మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీవో)తో పాటు సంబంధిత అధికారులు హాజరై ఇరు పక్షాల వాదనలు శ్రద్ధగా విన్నారు.చర్చల ద్వారా పరస్పర అవగాహనతో సమస్యను సానుకూలంగా పరిష్కరించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, భూమిపై పూర్తి స్థాయి సర్వే నిర్వహించిన అనంతరం రెవెన్యూ రికార్డుల్లో పేరుమార్పు (మ్యూటేషన్) ప్రక్రియ చేపడతామని తెలిపారు. దీంతో ఈ వివాదానికి శాశ్వత పరిష్కారం దిశగా కీలక ముందడుగు పడినట్లైంది.స్థానికులు ఈ పరిష్కారాన్ని స్వాగతిస్తూ, అధికారుల సమన్వయం వల్ల సమస్య త్వరితగతిన పరిష్కారమవడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఇలాంటి సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించడం వల్ల గ్రామంలో శాంతి, సౌహార్ద వాతావరణం నెలకొంటుందని పేర్కొన్నారు.

## టెక్కలి రైల్వే గేటు, రహదారి వెడల్పు చేయండి

### - డీఆర్ఎం లలిత్ బోహ్రాకు వినతి



**కోటబొమ్మాళి మనం ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధి మార్చి 20 :** టెక్కలి నియోజకవర్గానికి ముఖ్యమైన అనుసంధాన కేంద్రంగా ఉన్న రైల్వే గేటు, రహదారి వెడల్పు చేయాలని డీఆర్ఎం లలిత్ బోహ్రాకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు వినతిపత్రం అందజేశారు. ప్రతిరోజూ భారీ వాహన రాకపోకలు సాగుతున్నాయని, ప్రస్తుతం ఉన్న గేటు చిన్నదిగా ఉండడం కారణంగా తరచూ తీవ్రమైన ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతున్నాయని తెలిపారు. దీనివల్ల ఎక్కువ సమయం వేచి ఉండాల్సి వస్తోందనీ, అత్యవసర సేవలకు అడ్డంకులు ఏర్పడుతున్నాయని తెలిపారు. పాఠశాల పిల్లలు, రైతులు మరియు సాధారణ ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయని వివరించారు. ప్రస్తుత పరిస్థితి ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నదని తెలిపారు. భద్రతా సమస్యలను కలిగిస్తున్నదని పేర్కొన్నారు. టెక్కలి పెదసేన మధ్య ఉన్న ఎన్‌సి-8 వద్ద రహదారి వెడల్పును 9 మీటర్ల నుండి 18 మీటర్లకు పెంచే ప్రతిపాదనపై లేఖలో పేర్కొన్నారు. ప్రజా ప్రయోజనాలకు ఉపయోగపడే కార్యక్రమాలకు రైల్వే అధికారులు సహకరించాలని కోరారు. హరిశ్చంద్రపురం రైల్వే స్టేషన్‌లో విశాఖ--గుణపూర్ పాసింజర్ రైలు హాల్ట్‌ను మంజూరు చేసినందుకు కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌కు మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పీఏసీఎస్ మాజీ అధ్యక్షులు కింజరాపు హరివర ప్రసాద్, టెక్కలి ఆర్డీవో కృష్ణమూర్తి, తెలుగు దేశం పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉస్తాద్ భగత్ సింగ్ లో నటించిన జగన్నాథపురం వాసి



**అనకాపల్లి. చీడికాడ , మార్చి 20 ( మనం న్యూస్ ):**రాష్ట్ర డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నటించిన ఉస్తాద్ భగత్ సింగ్ చిత్రంలో కీలకమైన సన్నివేశంలో అనకాపల్లి మండలం జగన్నాథ పురం గ్రామానికి చెందిన నడిపల్లి రాజేంద్ర బాబు రాజు టనారాయణ గజపతి రాజు చిన్న కూమారుడు ఊనటించడం పట్ల జిల్లా వాసులతో పాటు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. జిల్లాలోనే మారుమూల గ్రామమైన జగన్నాథ పురానికి చెందిన వ్యక్తి వెండితెరపై అది కూడా ఉపముఖ్యమంత్రి నటించిన సినిమాలో తమ గ్రామాన్ని సినీ రంగానికి పరిచయం చేసినందుకు డైరెక్టర్ హరీష్ శంకర్ కు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. రాజేంద్ర బాబు రాజుకు తెలుగు చిత్ర సీమలో మరెన్నో సినిమా అవకాశాలు రావాలని కోరుకుంటూ గ్రామానికి చెందిన నడిపల్లి కాశీ బాబు రాజు మాజీ సర్పంచ్ , నడిపల్లి నరేద్ర బాబు రాజు, బండారు రామారావు మాజీ సర్పంచ్, కర్రీ దేముళ్ళు మాజీ సర్పంచ్, ముప్పల రాము సర్పంచ్, ముప్పల సూర్య తెలుగుదేశం పార్టీ నాయుకులు, బుద్దల సతీష్ పలువురు టీడీపీ నాయుకులు రాజేంద్ర బాబు రాజుకు శుభాకాంక్షలు తెలిపారు.

## పాత్రికేయుడు పూర్ణ మృతికి సంతాపం...!!



**ఆనందపురం, మార్చి 20 ( మనం న్యూస్ ) :** ఏబీఎన్ స్టేట్ బ్యూరో రిపోర్టర్ కేసంనేని పూర్ణ చంద్ర రావు అకాల మరణం పట్ల ఆనందపురం ప్రెస్ క్లబ్ ప్రతినిధులు మహంతి శివాజీ, రవి కిషోర్ పట్నాయక్, డబ్బీరు విజయ్ కుమార్, రెడ్డి లక్ష్మణ, దొంతల శ్రీను, రౌతు నాగరాజులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. మూడు దశాబ్దాలపాటు జర్నలిజంలో ప్రత్యేక గుర్తింపు పొందిన ఆయన నిజాయితీ, నిబద్ధతకు ప్రతిరూపంగా నిలిచిన సీనియర్ పాత్రికేయుడన్నారు. వ్యక్తిగతంగా ఒక మంచి మిత్రుని కోల్పోయిన భావన కలుగుతోందని కిడ్నీ సంబంధిత వ్యాధితో చికిత్స పొందుతూ ఆయన మృతి చెందడం ఎంతో కలచివేసిందని దిగ్భ్రాంతి చెందారు.పరమపదించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని శోకసంతప్తులైన వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా కీలక చర్యలు

**- దామనపల్లి సర్పంచ్ కుందేరి రామకృష్ణ**



**గూడెంకొత్తవీధి, మార్చి 20 ( మనం న్యూస్ ) :**మండలంలో దామనాపల్లి పంచాయతీ పరిధిలోని లింగవరం గ్రామంలో తాగునీటి సమస్యను నివారించేందుకు సర్పంచ్ రామకృష్ణ ముందడుగు వేశారు. గ్రామ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని బోర్‌వెల్‌కు కొత్త మోటారు బిగింపు పనులను వేగంగా పూర్తి చేయించారు. ప్రతికూల పరిస్థితులైన వర్షం, చీకటి మధ్య కూడా సిబ్బంది నిరంతరం శ్రమించి మోటారు అమరిక పూర్తి చేయడం విశేషం. దీంతో గ్రామంలో నీటి సరఫరా గణనీయంగా మెరుగుపడింది. ఈ సందర్భంగా సర్పంచ్ రామకృష్ణ మాట్లాడుతూ, గ్రామ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ముఖ్యంగా వేసవికాలంలో నీటి కొరత ఎక్కువగా ఉండే అవకాశం ఉండడంతో, ముందుగానే సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టినట్లు చెప్పారు.తన పదవీకాలం ముగిసే దశలో ఉన్నప్పటికీ, గ్రామ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడడం తన బాధ్యతగా భావిస్తున్నట్లు తెలిపారు. అలాగే స్పెషల్ ఆఫీసర్ పాలనలో పంచాయతీ పనుల పర్యవేక్షణ తగ్గే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని, చిన్నచిన్న అత్య వసర సమస్యలను ముందుగానే పరిష్కరిం చేందుకు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని సర్పంచ్ చర్యలను అభినందించారు. గ్రామంలో నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.


## నూకాలమ్మ ఉత్సవాల ఆదాయం రూ.12,70,682/-లు



**భీమునిపట్నం, మార్చి 17 ( మనం న్యూస్ ) :** భీమిలి శ్రీ నూకాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవాల సందర్భంగా ఈ సంవత్సరం 2 రోజులకు రూ.12,70,682/- లు ఆదాయం వచ్చిందని ఈ ఓ తమ్మినేని పద్మ, సి ఎఫ్ ఓ కీర్తి శ్రీనివాసరావు చెప్పారు. శుక్రవారం మధ్యాహ్నం ఆలయం ప్రాంగణం లో హుండీల కానుకలను ఈఓ, సి ఎఫ్ ఓ ల, ఉత్సవాలు స్టీరింగ్ కమిటీ సభ్యులు, గ్రామస్తుల ఆధ్వర్యంలో దేవాదాయ శాఖ సభ్యులు లెక్కించారు. ఇందులో టికెట్ల ద్వారా రూ.7,19,895/- హుండీలు ద్వారా రూ 5,50,787/- లు మొత్తం రూ.12,70,682/- ఆదాయం వచ్చినది. గత సంవత్సరం 3 రోజులకు టికెట్ల ద్వారా రూ.6,91,730/- లు, హుండీలు ద్వారా రూ 5,99,012/- లు వెరసి రూ 12,90,742/- లు వచ్చినది. గతం తో పోల్చుకుంటే ఈ ఏడాది రూ. 20,060/- తక్కువ వచ్చింది.

అహర్నిశలు శ్రీశ్రీశ్రీ నూకాలమ్మ అమ్మవారి సేవలో తరిస్తూ ఉత్సవాన్ని విజయవంతంగా జరిపించిన ప్రతీ ఒక్కరికీ పేరు పేరున ఆలయం ఈ ఓ తమ్మినేని పద్మ, సి ఎఫ్ ఓ కీర్తి శ్రీనివాసరావు లు కృతజ్ఞతలు తెలియచేసారు.

## సింహాచలంలో వైభవంగా తిరువీధి పల్లకి సేవ





**మార్చి 17 ( మనం న్యూస్ ) :** శ్రీ శ్రీ శ్రీ వరాహలక్ష్మీ నృసింహ స్వామి వారి దేవస్థానం లో శుక్రవారం సాయంకాలం సింహగిరిపై అమ్మ వారి తిరువీధి పల్లకి సేవ అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా , అమ్మవార్లను సుందరంగా అలంకరించి పల్లకిలో ఉంచి, నాదస్వర, వేద మంత్రాల తో బేడా మండపం లో ఊరేగించారు. వేద పండితులు వేద పారాయణ చేశారు, నాలాయిర అధ్యాపకులు దివ్య ప్రబంధాన్ని గానం చేశారు ,

మరియు అర్చకులు ,స్థానాచార్యులు వారు మరియు ప్రధాన అర్చకుల వారి పర్యవేక్షణలో ఈ పల్లకి సేవ కనుల పండుగ గా సాగింది.హా తిరువీధి లో భాగం గా తిరువీధి పల్లకి సేవలో భక్తులు పాల్గొని అమ్మ వారిని దర్శించుకొని పునీతులయ్యారు.

## ప్రభుత్వ జాబ్ క్యాలెండర్ విడుదలపై హర్షం

**- రాష్ట్ర బీసీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ అధ్యక్షులు పోలాకి శ్రీనివాసరావు**



**విశాఖపట్నం , మార్చి 20 ( మనం న్యూస్ ) :** రాష్ట్ర నిరుద్యోగ యువతకు ఉగాది కానుకగా 10,060 పోస్టుల భర్తీకి ఉద్యోగాల పండుగను ప్రకటించిన విద్యా-ఐటీ-ఎలక్ట్రానిక్స్-కమ్యూనికేషన్స్ శాఖల మంత్రి నారా లోకేష్ కి ఆంధ్రప్రదేశ్ బీసీ ఉద్యోగుల ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు పోలాకి శ్రీనివాసరావు ధన్యవాదాలు తెలియజేశారు. ప్రకటించిన మొత్తం ఉద్యోగాలను 4 విడతల్లో భర్తీ చేసేలా కూటమి ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ విడుదల చేయడం పై వారు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. యువగళం పాదయాత్రలో నిరుద్యోగ యువతకిచ్చిన హామీ మేరకు ప్రతి ఏడాది ఉగాదినాడు జాబ్ క్యాలెండర్ ను మంత్రి లోకేష్ విడుదల చేస్తామనడం సంతోషదాయకమన్నారు. ఒకపక్క ప్రైవేట్ పెట్టుబడులను ఆకర్షిస్తూ, ప్రైవేట్ రంగంలో ఉద్యోగావకాశాలు కల్పించాలనే లక్ష్యంతో పని చేస్తూనే-మరో పక్క ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయడం ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు మెరుగు పరుస్తున్న లోకేష్ కు హ్యాట్సాఫ్ అన్నారు. భర్తీ చేస్తామన్న 10,060 ఉద్యోగాలకు నోటిఫికేషన్ల తేదీలు పోస్టులు భర్తీ తో పాటు జాబ్ క్యాలెండర్ విడుదల చేయడంతో,ప్రభుత్వ ఉద్యోగ ఆశావహుల ఆనందానికి అవధులు లేవన్నారు.మే 15న,ఉన్నత విద్యా శాఖకు చెందిన 1500 విశ్వవిద్యాలయ అధ్యాపక పోస్టులకు, ఆగస్టు 15న, 91 గ్రూప్-1పోస్టులు- హోం శాఖలో 2,778, ఇతర శాఖల్లో 928 పోస్టులకు నోటిఫికేషన్ విడుదల కానుందన్నారు. అలాగే సెప్టెంబర్ 15న,750 గ్రూప్-2- 503 ఏఈఈ - ఇతరత్రా 506 పోస్టులకు మరియు అక్టోబర్ 15న,పాఠశాల-ఇంటర్మీడియట్ విద్యకు చెందిన 3,004 పోస్టులకు నోటిఫికేషన్లు విడుదల కానున్నాయని తెలియజేశారు. విద్యుత్ శాఖలో ఖాళీ గా ఉన్న పోస్టులు 1711 జూనియర్ లైన్మెన్ 800 అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ మరియు 7142 పోస్టులు వివిధ కేటగిరీలో భర్తీ చేయాలని మరియు క్షేత్రస్థాయిలో వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలని ప్రభుత్వానికి కోరారు.

# పెదవలస గ్రామంలో అంగన్‌వాడీ, ఆధార్ కేంద్రాలపై ఎంపీడీఓ రమణబాబు ఆకస్మిక తనిఖీలు

**గూడెంకొత్తవీధి , మార్చి 20 ( మనం న్యూస్ ) :** మండలంలో పరిధిలోని పెదవలస గ్రామంలో ప్రభుత్వ సేవల అమలు తీరు తెలుసుకునేందుకు ఎంపీడీఓ రమణబాబు ఆకస్మికంగా పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం ఆధార్ నమోదు కేంద్రాన్ని ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు అందిస్తున్న పోషకాహారం, హాజరు నమోదు, ప్రీ-స్కూల్ విద్యా కార్యక్రమాల నిర్వహణను సమీక్షించారు. పిల్లలకు సమయానికి పోషకాహారం అందించాలని, కేంద్రం పరిశుభ్రతను కచ్చితంగా పాటించాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. అలాగే గర్భిణీలు, బాలింతలకు అందిస్తున్న సేవలపై వివరాలు అడిగి



తెలుసు కున్నారు. అనంతరం ఆధార్ నమోదు కేంద్రాన్ని సందర్శించిన ఎంపీడీఓ, ప్రజలకు అందుతున్న సేవల వేగం, పారదర్శకతపై దృష్టి సారించారు. ఆధార్ నమోదు, అప్డేట్ సేవలు నిరంతరాయంగా కొనసాగాలని, గ్రామ ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా వృద్ధులు, దివ్యాంగులకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సూచించారు. గ్రామస్థులతో నేరుగా మాట్లాడిన ఎంపీడీఓ రమణబాబు, ప్రభుత్వ పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా అధికారులు కృషి చేయాలని స్పష్టం చేశారు. ఎక్కడైనా సమస్యలు ఉన్నట్లయితే వెంటనే పరిష్కరించాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. ఈ పర్యటనలో స్థానిక సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. ఎంపీడీఓ ఆకస్మిక తనిఖీలతో గ్రామంలో ప్రభుత్వ సేవల అమలు పై మరింత కట్టుదిట్టమైన పర్యవేక్షణ కొనసాగుతుందనే నమ్మకం వ్యక్తమవుతోంది.

# తుఫాన్ పేరు వినగానే గజగజ వణుకుతున్న చట్టపల్లి గ్రామం

**- బాధితులకు తక్షణ సహాయం చేయాలని భాజపా నాయకురాలు రాజేశ్వరి డిమాండ్**





**గూడెంకొత్తవీధి , మార్చి 20 ( మనం న్యూస్ ) :** మండలంలో గాలికొండ పంచాయతీ పరిధిలోని చట్టపల్లి గ్రామం ఇప్పటికీ తుఫాన్ భయానక జ్ఞాపకాల నుంచి బయటపడలేక గజగజ వణుకుతోంది. 2024 డిసెంబర్ 8న సంభవించిన పెను తుఫాన్ గ్రామాన్ని తీవ్రంగా దెబ్బతీసి ప్రాణ నష్టం, ఆస్తి నష్టాన్ని మిగిల్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షురాలు గూడెంకొత్తవీధి ఎంపీటీసీ రీమల రాజేశ్వరి గ్రామాన్ని సందర్శించి బాధితుల పరిస్థితిని పరిశీలించారు. తుఫాన్ అనంతరం ప్రభుత్వం మోడల్ కాలనీ కింద 36 ఇళ్లను మంజూరు చేసినప్పటికీ, ఇప్పటివరకు ఇళ్ల స్థలాలు కేటాయించకపోవడం, నిర్మాణం ప్రారంభం కాకపోవడం పట్ల ఆమె తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామస్తులు స్వయంగా ఇళ్లు నిర్మించుకునే పరిస్థితి కూడా లేకుండా, కనీసం ఇంటి స్థలాలు కూడా అందకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి మోడల్ కాలనీ ఇళ్లను అమలు చేయాలని, లేకపోతే ప్రధానమంత్రి ఆవాస్ యోజన లేదా జన్‌మన్ పథకం కింద ఇళ్లను మంజూరు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. తుఫాన్ కారణంగా మృతి చెందిన కొర్ర కుమారి కుటుంబానికి, అలాగే తీవ్రంగా గాయపడి చేతులు, కాళ్లు కోల్పోయిన కొర్ర రామన్న కుటుంబానికి ప్రభుత్వం ప్రత్యేకంగా ఇళ్లు మంజూరు చేసి ఆదుకోవాలని కోరారు. అలాగే గ్రామానికి సంబంధించిన కీలక సమస్యగా నిలిచిన కల్వర్టు నిర్మాణంపై కూడా ఆమె దృష్టి సారించారు. తుఫాన్ అనంతరం అధికారుల పరిశీలనలో గ్రామ మధ్యలో వెంటనే కల్వర్టు నిర్మించాల్సిన అవసరం ఉందని సూచించినప్పటికీ, ఇప్పటివరకు చర్యలు తీసుకోకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. కల్వర్టు లేకపోతే భవిష్యత్తులో మరొక తుఫాన్ వస్తే గ్రామం పూర్తిగా నష్టపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఏజెన్సీ ప్రాంతంలో తుఫాన్ ప్రభావం ఇంకా కొనసాగుతుండగా, చట్టపల్లి గ్రామం పరిస్థితి ఆందోళనకరంగా ఉందని, ప్రభుత్వం తక్షణమే స్పందించి ఇళ్లు, మౌలిక వసతులు కల్పించి గ్రామస్తులను ఆదుకోవాలని రీమల రాజేశ్వరి డిమాండ్ చేశారు. గ్రామస్తులు కూడా తమ బాధలను వ్యక్తం చేస్తూ ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# భాస్కర క్షేత్రంలో మురియనున్న ఇంద్రపుష్కరిణి

- నేడు ఆధునికీకరణ పనులకు మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు శ్రీకారం
- రూ. 4 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- కూటమి ప్రభుత్వ హయాంలో వేగవంతమైన అడుగులు
- భక్తుల సౌకర్యార్థం మరిన్ని వసతులు



**నిమ్మాడ/అరసవల్లి, మార్చి 20 ( మనం న్యూస్ ) :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అరసవల్లి శ్రీ సూర్యనారాయణ స్వామి ఆలయ ప్రాంగణంలోని ఇంద్రపుష్కరిణి దశ తిరగనుంది. ఏళ్ల తరబడి నిరీక్షణకు తెరదించుతూ, ఈ పవిత్ర కోనేటి ఆధునికీకరణ పనులకు కూటమి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రత్యేక చొరవతో మంజూరైన రూ. 4 కోట్ల నిధులతో శనివారం అభివృద్ధి పనులకు శంకుస్థాపన జరగనుంది. ఆదిత్యుని సన్నిధిలోని ఇంద్రపుష్కరిణిలో స్నానమాచరిస్తే సర్వ రోగాలు నయమవుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఇంతటి ప్రాశస్త్యం ఉన్న పుష్కరిణి గత ప్రభుత్వ హయాంలో తీవ్ర నిర్లక్ష్యానికి గురైంది. గతంలో టెండర్లు పిలిచి, అట్టహాసంగా శంకుస్థాపనలు చేసినా పనులు మాత్రం అడుగు ముందుకు పడలేదు. కనీస మౌలిక సదుపాయాలు లేక భక్తులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అయితే, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆలయాల అభివృద్ధిపై దృష్టి సారించింది. పెండింగ్‌లో ఉన్న నిధులను సమీకరించి, పనులు వెంటనే ప్రారంభించేలా చర్యలు చేపట్టింది. నియోజకవర్గ పరిధిలోని ప్రముఖ ఆలయాల అభివృద్ధికి మంత్రి అచ్చెన్నాయుడు ప్రాధాన్యతనిస్తున్నారు. ఇప్పటికే శ్రీ ఎండల మల్లికార్జున స్వామి, శ్రీ కొత్తమ్మ తల్లి ఆలయాల అభివృద్ధి కోసం రూ. 8 కోట్లు మంజూరు చేయగా, తాజాగా అరసవల్లి క్షేత్రానికి రూ. 4 కోట్లు కేటాయించడం విశేషం. ఈ నిధులతో పుష్కరిణిని ఆధునీకరించడమే కాకుండా, భక్తుల కోసం మెరుగైన స్నానపు ఘాట్లు, దుస్తులు మార్చుకునే గదులు, పరిసరాల సుందరీకరణ వంటి పనులు చేపట్టనున్నారు. నేడు జరగనున్న ఈ కార్యక్రమంలో మంత్రి అచ్చెన్నాయుడుతో పాటు స్థానిక శాసనసభ్యులు గొండు శంకర్, అధికారులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొననున్నారు. ఎట్టకేలకు పుష్కరిణి పనులు ప్రారంభం కానుండటంతో భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# శ్రీ శ్రీ వైభవ వెంకటేశ్వర స్వామి అర్చకులకు ఘన సత్కారం





**విశాఖపట్నం (మనం ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధి )ఫిబ్రవరి 20 :** విశాఖపట్నం నగరంలోని కప్పరాడలో కొలువై ఉన్న కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వైభవ వెంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో పరాబనామ సంవత్సర ఉగాది సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆదేశానుసారం రాష్ట్రం మరియు దేశం సుభిక్షం కొరకు దేవాలయంలో పనిచేయుచున్నటువంటి అర్చక స్వాములను వేద పండితులను పరాభ నామ సంవత్సర ఉగాది సందర్భంగా సత్కరించమని ఆదేశించి ఉన్నారు ప్రభుత్వ ఆదేశానుసారం వైభవం వెంకటేష్ దివ్య క్షేత్రంలో ఉన్నటువంటి అర్చక స్వాములు గోపి నంబాల వాసుదేవా చార్యులు గోపీనంబాల శేషాచార్యులు వారికి ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు పెనుమత్స విష్ణుకుమార్ రాజు చేతుల మీదుగా ప్రశంస పత్రం శాలువా పంచే మరియు 10,116 రూపాయలు తాంబూలంతో సత్కరించినారు పరాబనామ సంవత్సర ఉగాది సందర్భంగా వైభవ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న ప్రముఖులు ఉత్తర నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త పసుపులేటి ఉషా కిరణ్ బుద్ధరాజు శివాజి అత్యధికంగా భక్తులు దర్శించినారు భక్తులకు ఏ విధమైన ఇబ్బంది కలగకుండా ప్రత్యేక క్యూలైన్స్ పెండాల్సు మజ్జిగ మంచినీరు ఆలయ కార్య నిర్వహణ అధికారి బండారు ప్రసాద్ ఏర్పాటు చేశారు. కార్యా నిర్వహణ అధికారి బండర ప్రసాద్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు.

# మండల స్థాయి అధికారి గ్రీవెన్స్ కు హాజరు కావాల్సిందే

## - నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు ,పిజిఆర్ఎస్ కు 43 అర్జీలు,రెవెన్యూ క్లినిక్ కు 9 అర్జీలు : జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్

**ఏ ఎస్ ఆర్ జిల్లా (పాడేరు) , మార్చి 20 ( మనం న్యూస్ ) :** సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థలో శుక్రవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 43, రెవెన్యూ క్లినిక్ కు 9 వినతులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్నా జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్, అసిస్టెంట్ కలెక్టర్ సాహిత్ , ఇంచార్జి డిఆర్ఓ అంబేద్కర్, ఇంచార్జి ఆర్డిఓ లోకేశ్వరావు లతో కలసి సంయుక్తంగా వివిధ మండలాల, గ్రామాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులు స్వీకరించారు. అర్జీ దారుల నుండి స్వీకరించిన ఫిర్యాదులను సంబంధిత శాఖ అధికారులకు అందించి త్వరితగతన పరిష్కరించాలని ఆదేశించారు. రెవెన్యూ సంబంధిత భూ సమస్యలను తక్షణమే పరిష్కరించుటకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నందు ప్రత్యేకంగా రెవెన్యూ క్లినిక్ ని నిర్వహించడం జరుగుతుందని మండల రెవెన్యూ అధికారులు, డిప్యూటీ తాసిల్దారులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు,సర్వేయర్లు,విలేజి రెవెన్యూ ఆఫీసర్లు సంబంధిత సిబ్బంది అందుబాటులో ఉంటారని, మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా ఫిర్యాదులను స్వీకరించడం, పరిష్కరించడం జరుగుతుందని కొన్ని రకాల ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించడం, పరిష్కరం కానీ ఫిర్యాదులను ఎంత గడువు గడువులోగా పరిష్కరిస్తారో తెలియజేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సోమవారం మండల స్థాయిలో ఎంపీడీవో కార్యాలయంలో ప్రజా పరిష్కార వేదిక నిర్వహించాలని ఈ కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని అలా లేని ఎడల వారిపై తగు చర్యలు ఉంటాయని తెలిపారు. మండల స్థాయిలో వచ్చే అర్జీలను మండల్ స్థాయి లోనే పరిశీలించినట్లయితే, జిల్లాస్థాయిలో ప్రజా ఫిర్యాదులు తగ్గుతాయని తద్వారా వాటిని వెంటనే పరిష్కరించగలరని తెలిపారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, మంత్రులు, శాసనసభ్యులు, ప్రజా ప్రతినిధుల నుండి వచ్చే గ్రీవెన్స్ ను కూడా నిర్ణీత గడువులోపు అర్జీ దారంతో మాట్లాడే సమస్యను పరిష్కారించి, గ్రీవెన్స్ హోటల్ లో అప్లోడ్ చేసి ఫిర్యాదును క్లోజ్ చేయాలన్నారు. అప్పుడు మాత్రమే పోర్టర్లో పెండింగ్ లేకుండా ఉంటుందని లేకుంటే పదేపదే అప్లికేషన్ రిపీట్ అవుతుందని తెలియజేశారు. గ్రీవెన్స్ లో అర్జితాలు ఇచ్చే అర్జీలు పూర్తిగా పరిశీలించి సంబంధిత శాఖకు పంపే విధంగా చూడాలన్నారు. అర్జిదారులు మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని,అర్జీలు నేటికీ పరిష్కారం కాకపోయినా, ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్కు కాల్ చేయవచ్చన్నారు. అర్జీదారులు వారి అర్జీలు నమోదు (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ ను సంప్రదించవచ్చన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే సమస్యలపై ప్రభుత్వం ప్రత్యక్ష పర్యవేక్షణ చేస్తుందని ఐవి ఆర్ ఎస్ ద్వారా ప్రజల నుండి అభిప్రాయాలను తీసుకుంటుందని, ప్రజల యొక్క ఫిర్యాదులు పరిష్కరించి వారి యొక్క సంతృప్తి స్థాయిలు పెంచాలని, ఈ ప్రక్రియలో జిల్లా అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపించి ఏ స్వర్ణ గ్రామం స్వర్ణ వార్డు కార్యాలయాల నుంచి ఎక్కువ ఫిర్యాదులు వస్తున్నాయో ఆ స్వర్ణ గ్రామ స్వర్ణ వార్డు కార్యాలయాల పరిధిలో ఉన్నటువంటి ఫిర్యాదుదారులు లతో మాట్లాడి వారి సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సమస్య ఎందుకు పరిష్కారం కాదో బాధ్యతగా ఫిర్యాదు దారుణకు వివరించాలన్నారు. ప్రత్యేకంగా భూ సంబంధిత సమస్యలపై వచ్చే ఫిర్యాదులపై ప్రత్యేక శ్రద్ధ వహించేటప్పుడు కచ్చితంగా ఫిర్యాదు దారుని భూ రికార్డులను తనిఖీ చేయాలని, ప్రభుత్వం వద్ద ఉన్న సమాచారంతో క్రోడీకరించి సమస్యలను పరిష్కరించాలన్నారు. సమస్యల పరిష్కారంలో అధికారులు అలసత్వం వీడాలన్నారు. మండల స్థాయి అధికారులు సమస్యలను పరిష్కరించుటలో కింది స్థాయి సిబ్బందితో సమన్వయం చేసుకోవాలన్నారు. పిర్యాధుదారునితో మర్యాద పూర్వకముగా వ్యవహరించాలని, ఫిర్యాదును ముగించుటలో ఎటువంటి అత్యుత్సాహం ప్రదర్శించరాదని, విధులు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. స్వీకరించిన ఫిర్యాదులు కొన్ని రెవిన్యూ, ఎలక్ట్రిసిటీ, సివిల్ సప్లై, ట్రైబల్ వెల్ఫేర్ ఇంజనీరింగ్, రూరల్ వాటర్ సప్లై ఇంజనీరింగ్, పంచాయతీ రాజ్, పిఆర్ ఇంజనీరింగ్, ఎండోమెంట్ అగ్రికల్చర్ శాఖలకు సంబంధించిన అర్జీలు వచ్చాయి. హుకుంపేట మండలం తరిగిడి పంచాయతీ గ్రామానికి చెందిన గ్రామస్తులు మంచినీటి సౌకర్యం కల్పించాలని వినతి పత్రం సమర్పించారు. ముంచంగి పుట్టు మండలం,చిన్నతంబులు గ్రామం నుండి భూ సమస్య పై గోల్లాని సద్దు ఫిర్యాదు చేశాడు. హుక్కుం పేట మండలం, గుత్తులపుట్టు గ్రామానికి చెందిన పాంగి అప్పలమ్మ నన్ను గ్రామంలో రవి అనే వేక్తి బయపెడుతున్నారని, మా అబ్బాయి కనిపించలేదని ఫిర్యాదు చేసింది. జి. మాడుగుల,చింతపల్లి, కొయ్యూరు, జి కె వీధి, అనంతగిరి మండలలోని వివిధ గ్రామంలో సిసి రోడ్లు, కాలువలు, త్రాగునీటి, కరంట్ సౌకర్యం కల్పించాలని అర్జలు సమర్పించారు. జీకే వీధి మండలం, జెర్రెల పంచాయితీ, జెర్రెల గ్రామాస్తులు రోడ్ల మరమ్మతులు చెయ్యాలని అర్జీ సమర్పించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ పిబికె పరిమళ , జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి పి. బాబు, భూగర్భ జల వనరుల శాఖ డిప్యూటీ డైరెక్టర్ డి. శ్రీనివాస రావు, జిల్లా వ్యవసాయాధికారి ఎస్ బి ఎస్ నంద్, డిఆర్డిఏ పిడి వి. మురళి, జిల్లా ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ డి . కృష్ణ మూర్తి నాయక్ , స్వర్ణ గ్రామ స్వర్ణ వార్డు కార్యాలయాల నోడల్ ఆఫీసర్ పి ఎస్ కుమార్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి మోహన్, ఆర్ బ్ల్యూఎస్ ఈఈ నాగేశ్వరరావు, జిల్లా ఖజానా శాఖాధికారి ప్రసాద్ బాబు, జిల్లా స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ అధికారిణి ఝాన్సీ రామ్ పడాల్, లీడ్ బ్యాంకు మేనేజర్ మాతు నాయుడు, పలువురు తాహాసిల్దార్లు పాల్గొన్నారు.



# రామవరం హై స్కూల్ విద్యార్థుల ప్రతిభ

**ఆనందపురం, మార్చి 20 ( మనం న్యూస్ ) :** రామవరంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు జాతీయ స్థాయి ప్రతిభా వేతన పథకంలో ఎంపికై పాఠశాలకు గర్వకారణంగా నిలిచారు. సాధారణ కుటుంబాలకు చెందిన ఈ విద్యార్థులు తమ కృషి, పట్టుదలతో ఉన్నత స్థాయికి చేరుకోవడం స్థానికంగా ప్రశంసలు అందుకుంటోంది. ఎంపికైన విద్యార్థులు జి. జ్యోతి, ఎం. హాసినీ దుర్గ, ఎన్. చందు. వీరికి ఇంటర్మీడియట్ వరకు ఐదేళ్ల పాటు ప్రతి సంవత్సరం పన్నెండు వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందనుంది. ఇది వారి విద్యాభ్యాసానికి బలమైన తోడ్పాటుగా నిలవనుంది. ఈ విజయానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాగమణి మార్గదర్శకత్వం, ఉపాధ్యాయుల కృషి ముఖ్య కారణమని విద్యార్థులు పేర్కొన్నారు. గ్రామ సర్పంచ్ ఎర్ర రాజు విద్యార్థులను అభినందిస్తూ, మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.గ్రామీణ ప్రాంత ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు కూడా సరైన మార్గదర్శకత్వం, కృషితో జాతీయ స్థాయిలో గుర్తింపు సాధించగలరని ఈ విజయం మరోసారి రుజువు చేసింది. ఈ ఘనత రామవరానికి ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చింది.

# జిల్లాను పర్యాటకంగా అభివృద్ధికి ప్రణాళికలు



## - మౌలిక వసతులు కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి:జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్

**ఏ ఎస్ ఆర్ జిల్లా (పాడేరు) మనం జిల్లా ఇన్చార్జ్ మార్చి : 20,** జిల్లాను పర్యాటకంగా మూడు క్లస్టర్లుగా అభివృద్ధి పరచుటకు సమగ్రమైనటువంటి ప్రణాళికలు తయారు చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ క్యాంప్ ఆఫీస్ నుండి అటవీ శాఖ, పర్యాటక శాఖ అధికారులతో అరకు, పాడేరు, లంబసింగి మూడు క్లస్టర్ల పరిధిలో 122 కిలోమీటర్ల మేర క్రాస్ క్లస్టర్ల అభివృద్ధికి చేపట్టవలసిన వివిధ ప్రాజెక్టుల నిర్మాణాలు, పనుల పురోగతి, భవిష్యత్ అవసరాల గురించి చేపట్టవలసిన కార్యక్రమాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ట్రెక్కింగ్ కు అనుకూలంగాక్రాస్ క్లస్టర్ లలో మౌలిక సదుపాయాలు (122 కి.మీ.) పరిధిలో మొదటిగాకోర్ ట్రెల్ సిస్టమ్స్ లో భాగంగాకొండచరియల బాట అభివృద్ధి, స్థిరీకరణ, నీటిపారుదల మరియు కోత నియంత్రణ, మార్గదర్శనం, సంకేతాలు, కాలిబాట వర్గీకరణ సులభం-మధ్యస్థం-కఠినం,అడవి, జలపాతం అనుసంధాన మార్గాలు అభివృద్ధి చేయాలన్నారు. అందులోపర్యావరణ పారిశుధ్యంతో కూడిన నిర్దేశిత క్యాంపింగ్ నకు స్థలాలు గుర్తించాలన్నారు. రెండవదిగా సందర్శకుల నిర్వహణజి ఐ ఎస్ - ఆధారిత ట్రెల్ మ్యాపింగ్ ఢ డిజిటల్ పర్యవేక్షణ చేపట్టాలన్నారు.ట్రెక్కింగ్ చేపట్టేవారు, తప్పనిసరిగా నమోదు ఆన్‌లైన్ ం గేట్‌వే చేసుకోవాలన్నారు.మోసే సామర్థ్య అమలు రోజువారీ పరిమితులు, సమయ విభాగాలు పై పర్యవేక్షణ ఉ ండాలన్నారు.మూడవదిగా పర్యాటకుల భద్రతకు అత్యంత సమర్థమైన రక్షణ వ్యవస్థలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రథమ చికిత్స కేంద్రాలు, అత్యవసర ఆశ్రయాలు,రెస్క్యూ పరికరాలు, స్ట్రెచర్లు, కమ్యూనికేషన్ వ్యవస్థలు నిరంతరం అందుబాటులో ఉంచాలన్నారు.కీలకమైన మార్గాలలో గైడ్ సహాయంతో ట్రెక్కింగ్ ప్రతిపాదిత భాగాలు - అరకు క్లస్టర్ (98 కి.మీ.) పరిధిలో కాఫీ అనుభవ కేంద్రం - అనంతగిరిఫ్లాగ్‌షిప్ ఆస్ట్రో అబ్జర్వేటరీ - గాలికొండ,గేట్‌వే మౌలిక సదుపాయాలు ప్రవేశ కేంద్రాలు- అరకు, అనంతగిరి 2-3 ప్రదేశాలు, పార్కింగ్, రిజిస్ట్రేషన్, ఓరియెంటేషన్ కియోస్క్, టాయిలెట్లు, త్రాగునీరు, ప్రథమ చికిత్స, పర్యవేక్షణ అందుబాటులో ఉంచాలన్నారు.కాఫీ రుచి చూసే కియోస్క్‌లు - ట్రెల్ మార్గాల వెంబడి ఏర్పాటు చేయాలన్నారు. కమ్యూనిటీ టూరిజంలో సౌకర్యాలు, ఓపీటీ, కమ్యూనిటీ కిచెన్, హస్తకళల వర్క్‌షాప్/సెంట్రల్ 5-6 ఎంపిక చేసిన గ్రామాలలో ఉండాలన్నారు. వాతావరణ పరిస్థితుల అవగాహనపై వెదర్ మానిటరింగ్ యూనిట్ లను - అర్మ కొండ, గాలికొండ, బొర్రా గుహలు వద్ద ఏర్పాటు చేయాలన్నారు.సెంట్రల్ మానిటరింగ్ ఢ కంట్రోల్ రూమ్ - అరకు వ్యాలీ ద్వారా నిరంతర పర్యవేక్షణ చేపట్టాల న్నారు.కారవాన్ పార్క్-2 స్థానాలు అరకు క్లస్టర్ అభివృద్ధి కార్యక్రమాల నిర్మాణానికి సూచనాత్మక వ్యయ గణన తో ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు.కీలక స్థానాలు,కవరేజ్ లు,కాఫీ రుచి చూసే కియోస్క్‌లు,కాలిబాట మార్గాలు మరియు గ్రామ అనుసంధానాలు,ప్రధాన ట్రెల్ ప్రదేశాల వెంబడి, స్థానికంగా పండించిన కాఫీని అందించే సుమారు 10 కియోస్క్‌లను కమ్యూనిటీ గ్రూపులు నిర్వహిస్తున్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఫ్లాగ్‌షిప్ ఆస్ట్రో అబ్జర్వేటరీ సెంటర్గాలికొండ రిడ్జ్ (అరకు క్లస్టర్)వేధశాల గోపురం, టెలిస్కోపులు, వీక్షణ వేదిక, వివరణ స్థలం మరియు పరికరాలు. నిల్వ,గ్రామ నక్షత్ర వీక్షణ యూనిట్లు అభివృద్ధి చేయాలన్నారు. డల్లా పల్లె,పాడేరు క్లస్టర్ మరియు చెరువులవేణం (లమ్మ సింగి క్లస్టర్ ) పరిధిలోటెలిస్కోపులు, వీక్షణ వేదికలు మరియు నిల్వ సౌకర్యాలతో కూడిన రెండు గ్రామ యూనిట్లు.కారవాన్ పార్క్ సౌకర్యాలు అరకులోయ 2, వంజంగి మూల గ్రామం 1, లంబసింగి 1 ఏర్పాటు చేయాలన్నారు.నాలుగు కారవాన్ పార్కులు, కారవాన్ పార్కింగ్ బేలు, యుటిలిటీలు మరియు పారిశుధ్య సౌకర్యాలతో సహా అందుబాటులో ఉంచాలన్నారు.కమ్యూనిటీ బేస్ట్ ఏకో టూరిజం లో భాగంగా, కమ్యూనిటీ టూరిజం ఇన్‌ఫ్రాస్ట్రక్చర్,ట్రెల్ నెట్‌వర్క్ వెంట 8 - 10 ఎంపిక చేసిన గ్రామాలుఓపెన్ ఎయిర్ థియేటర్, కమ్యూనిటీ కిచెన్‌లు, హస్తకళల బజార్లు, కళలు మరియు చేతిపనుల ప్రదర్శన వర్క్‌షాప్‌లు మరియు సందర్శకులతో సంభాషించే ప్రదేశాలతో సహా సామాజిక సౌకర్యాలు రూపకల్పన చేపట్టాలన్నారు.ప్రవేశ ద్వారాలు, గ్రామాలు మరియు కాలిబాట మార్గాలుపర్యావరణ పరిరక్షణ చర్యలు మరియు వ్యర్థాల నిర్వహణవ్యర్థాల విభజన యూనిట్లు, కంపోస్టింగ్ వ్యవస్థలు మరియు పర్యావరణ నిర్వహణ మౌలిక సదుపాయాలు నిరంతరం అందుబాటులో ఉండడం వల్ల, జిల్లా పర్యటకంగా మరింత అభివృద్ధి చెందుతుందనీ, స్థానిక నిరుద్యోగ యువతీ, యువకులకు ఉపాధి లభిస్తుందని, ఈ ప్రాంత ప్రజల ఆర్థిక,సామాజిక,జీవన ప్రమాణాలు మెరుగుపరచుటకు అది ఎంతో దోహదపడుతుందని, దీనికి జిల్లా అధికారులందరూ సమిష్టి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ రెవెన్యూ అధికారి పి అంబేద్కర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎమ్.శేషగిరిరావు, అరకు డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ ఉమామహేశ్వరి, పాడేరు సబ్ డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ ఎస్.సాజిత్, జిల్లా పర్యాటక శాఖ అధికారి దాసు, పంచాయతీరాజ్ ఇంజనీర్ దీప,పాల్గొన్నారు.


## పోలీస్ సిబ్బంది సమస్యల పరిష్కారానికి సంక్షేమానికి ప్రాధాన్యత



**పార్వతీపురం ( మనం ఉత్తరాంధ్ర ప్రత్యేక ప్రతినిధి ) మార్చి 20 :** నిత్యం ప్రజాసేవలో నిమగ్నమై ఉండే పోలీస్ సిబ్బంది శాఖాపరమైన, ఆరోగ్యపరమైన సమస్యల పరిష్కారానికి పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి, జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో "పోలీస్ వెల్ఫేర్ డే" (గ్రీవెన్స్ డే) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని పోలీస్ సిబ్బంది పాల్గొని వారికి ఉన్న సమస్యలను ఎస్పీకి స్వయంగా విన్నవించుకున్నారు. పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి, పోలీసు సిబ్బంది ఒక్కొక్కరితో సమావేశమై వారి వ్యక్తిగత, వృత్తిపరమైన, ఆరోగ్యపరమైన సమస్యలు తెలుసుకొని, వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టారు. "పోలీసు వెల్ఫేర్ డే" నిర్వహించుటలో భాగంగా పోలీసు సిబ్బంది ఒక్కొక్కరు జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీని కలిసి తమ వ్యక్తిగత, శాఖా,ఆరోగ్యపరమైన సమస్యలు విన్నవించుకోగా, జిల్లా ఎస్పీ వారి సమస్యల పట్ల సానుకూలంగా స్పందించారు. జిల్లా ఎస్పీ సిబ్బంది వ్యక్తిగత, శాఖాపరమైన, ఆరోగ్యపరమైన సమస్యలను తెలుసుకుని, వాటి పూర్వాపరాలు పరిశీలించి, పరిష్కరించేందుకు త్వరితగతిన చర్యలు చేపడతానన్నారు. తనకు వచ్చిన విన్నపాల్లో పోలీసు సిబ్బంది అనారోగ్యపరమైన సమస్యలు, బదిలీలు కోరుతూ వచ్చినవే ప్రధానంగా ఉన్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో సిసి సంతోష్ కుమార్సిబ్బంది పాల్గొన్నారు.

## నోవాటెల్ వరుణ్ బీచ్‌లో పంజాబీ వంటకాల ఫెస్టివల్

### - 25 వరకు జాఫ్రాన్, ఫైన్ డైనింగ్ రెస్టారెంట్ లో పంజాబీ ఫుడ్ ఫెస్టివల్



**విశాఖపట్నం, మార్చి 20 ( మనం న్యూస్ ) :** విశాఖ బీచ్ రోడ్ లోని హోటల్ నోవాటెల్ వరుణ్ బీచ్‌లో పంజాబీ ఫుడ్ ఫెస్టివల్ ప్రారంభించినట్లు నోవాటెల్ విశాఖపట్నం వరుణ్ బీచ్ ఎఫ్ అండ్ బి డైరెక్టర్ ఉదయప్రకాష్ రుద్రపాటి తెలిపారు. నోవోటెల్ హోటల్లో ఫైన్ డైనింగ్ ఇండియన్ రెస్టారెంట్ అయిన జాఫ్రాన్‌లో ఈ పంజాబీ ఫుడ్ ఫెస్టివల్ ఏర్పాటు చేశామని మార్చి 25 వరకు అందుబాటులో ఉంటుందని చెప్పారు. పంజాబీ ఫుడ్ ఫెస్టివల్ లో ఉత్తర భారతదేశంలోని గొప్ప వంటల సంప్రదాయాలు ఉన్నాయన్నారు. భారతీయ వంటకాలకు శుద్ధి చేసిన వివరణకు పేరుగాంచిన జాఫ్రాన్ భారతదేశపు వంటకాలకు అత్యంత ప్రత్యేకమైన సెలబ్రేషన్‌ని అందిస్తుందని, ప్రాంతీయ పాక శైలులు,పంజాబీ వంటకాలు సమాజం, దాతృత్వం మరియు సమయానుకూలమైన వంట పద్ధతుల్లో లోతుగా పాతుకుపోయాయన్నారు. పండుగ కోసం ప్రత్యేకంగా క్యూరేటెడ్, జాఫ్రాన్‌లోని మెను ఈ శక్తివంతమైన పాక సంప్రదాయం యొక్క స్ఫూర్తిని ప్రతిబింబించే వంటకాల ఎంపికను అందిస్తుందన్నారు. అతిథులు భట్టి ద ముర్గ్ మరియు సర్సోన్‌వాలీ హర ఫూల్ వంటి తాందూర్ గ్రిల్ ఇష్టమైనవి, అలాగే పాటియాలాషి గోష్ట్ మరియు అమృతసరి ఆలూ వడియాన్ వంటి బలమైన కూరలతో పాటు తాజాగా కాల్చిన రొట్టెలతో పాటు అమృతసరి కుల్చా మరియు డిజర్ట్‌లు పిస్తా కేన్ని వంటి రుచికరమైన వంటకాలను ఆస్వాదించవచ్చు అన్నారు.పంజాబ్‌లోని వంటశాలల నుండి స్ఫూర్తిని పొందుతూ, పండుగ మెను బోల్డ్ సుగంధ ద్రవ్యాలు, నెమ్మదిగా వండిన తయారీలు మరియు ఆరోగ్యకరమైన పదార్థాల అతిథులకు గొప్ప మరియు సంతృప్తికరమైన భోజన అనుభవాన్ని అందిస్తూ, ప్రామాణికతను కాపాడే సాంప్రదాయ పద్ధతులను ఉపయోగించి ప్రతి వంటకం తయారు చేయబడుతుందని చెప్పారు.

# మహిళల నేతృత్వంలోని సీఎస్ఆర్ డ్రైవ్



## -దిబ్బపాలెంలో అదానీ గంగవరం పోర్ట్ సామాజిక సంబంధాలను బలోపేతం

**విశాఖపట్నం మనం ఉత్తరాంధ్ర ప్రాంతీయ, మార్చి 20 ( మనం న్యూస్ ) :** మహిళా సాధికారతపై దృష్టి సారించిన తన సీఎస్ఆర్ కార్యక్రమంలో భాగంగా, అదానీ గంగవరం పోర్ట్ దిబ్బపాలెంలోని మల్టిపుల్ స్పోర్ట్స్ గ్రౌండ్‌లో ఒక సామూహిక వేడుకను నిర్వహించింది. ఈ కార్యక్రమాన్ని అదానీ గంగవరం పోర్ట్ లిమిటెడ్ సీనియర్ మేనేజ్‌మెంట్ మరియు మహిళా లబ్ధిదారుల సమక్షంలో పెదగంట్యాడ, న్యూ పోర్ట్ పోలీస్ స్టేషన్ సీఐ శ్రీ కామేశ్వర రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్ఫూర్తిదాయక ప్రసంగాలు, మహిళల కోసం ఆసక్తికరమైన ఆటలు, మరియు అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన పాల్గొనేవారిని, పారిశ్రామికవేత్తలను గుర్తించి బహుమతులు అందించే కార్యక్రమం జరిగాయి. అక్కడి వాతావరణం అందరినీ కలుపుకొనిపోయేలా, ప్రోత్సాహకరంగా ఉండి, గౌరవం, అవకాశం మరియు ఆత్మవిశ్వాసంపై దృష్టి సారించింది. లిసుస్థిర జీవనోపాధుల ద్వారా మహిళలకు సాధికారత కల్పించడంలిమహిళలకు నైపుణ్యాలు, ఆదాయం మరియు ఆత్మవిశ్వాసం పెంపొందించడంలో సహాయపడటానికి అదానీ గంగవరం పోర్ట్ 2022లో తన స్వయం సమృద్ధి కార్యక్రమాన్ని ప్రారంభించింది. అప్పటి నుండి, ఈ కార్యక్రమం 25 మహిళా యాజమాన్య దుకాణాలను పోషించింది. దీనివల్ల, గతంలో ఎలాంటి ఆదాయం లేని చాలా మంది భాగస్వాములు ఇప్పుడు తమ వ్యాపారాలను గర్వంగా నిర్వహిస్తూ నెలకు సుమారు 47,000 రూపాయలు సంపాదిస్తున్నారు. విస్తరణ: 25 కొత్త దుకాణాల ప్రకటనఈ పురోగతిని కొనసాగిస్తూ, పోర్ట్ అదనంగా 25 మహిళా నేతృత్వంలోని దుకాణాలను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించింది, దీంతో మొత్తం సంఖ్య 50కి చేరింది. ఈ విస్తరణ, సమ్మిళిత వృద్ధి, స్థానిక వ్యవస్థాపకత, మరియు వెనుకబడిన వర్గాల మహిళలకు స్థిరమైన గృహ ఆదాయం కల్పించడం పట్ల పోర్ట్ యొక్క నిబద్ధతను మరింత బలపరుస్తుంది. కార్యక్రమం తదుపరి దశలో భాగంగా, సి ఎస్ ఆర్ చొరవ మహిళలు తయారు చేసిన అన్ని ఉత్పత్తులను ఏకీకృత కంపెనీ స్థాయి బ్రాండ్ తీసుకువచ్చి, ఒక ప్రత్యేక మార్కెట్‌ప్లేస్‌ను సృష్టిస్తుంది. ఈ సందర్భంగా అదానీ గంగవరం పోర్ట్ లిమిటెడ్ యాజమాన్యం మాట్లాడుతూలి, మహిళా సాధికారత అనేది ఒక రోజు అజెండా కాదని, అది ఒక దీర్ఘకాలిక నిబద్ధత అని పేర్కొంది. ఇందులో పాల్గొన్న మహిళలందరి ధైర్యాన్ని, పట్టుదలను, కృషిని అభినందిస్తూ, నైపుణ్యాభివృద్ధి, వ్యాపార మార్గదర్శకత్వం, మార్కెట్ అనుసంధానాల ద్వారా వారికి మద్దతు ఇస్తామని పునరుద్ఘాటించి నిజమైన ఆదాయానికి, నిజమైన ఆత్మవిశ్వాసానికి దారితీసే నిజమైన అవకాశాలను సృష్టించడం. మహిళలు సున్నా సంపాదన నుండి స్థిరమైన జీవనోపాధి వైపు, వారి సమాజంలో నాయకత్వం వైపు ఎదగడాన్ని చూసి మేము గర్విస్తున్నాము."అదానీ ఫౌండేషన్ ఛైర్‌పర్సన్ డాక్టర్ ప్రీతి అదానీ దార్శనికత మరియు నాయకత్వంలో, ఏ జి పి ఎల్ అవకాశం, నైపుణ్యం మరియు ఆత్మవిశ్వాసం అనే మూడు మూలస్తంభాల ద్వారా యువతకు సాధికారత కల్పిస్తూ, మరింత బలమైన మరియు స్వయం సమృద్ధిగల సమాజాన్ని నిర్మించడానికి కట్టుబడి ఉందన్నారు

# 'కలర్స్ 2.0'ప్రారంభించిన ప్రముఖ హీరోయిన్ ఈషా రెబ్బ



**విశాఖపట్నం , మార్చి 20 ( మనం న్యూస్ ) :**ప్రముఖ వెల్నెస్, హెల్త్‌కేర్ సంస్థ 'కలర్స్ తన నూతన కాన్సెప్ట్ బ్రాంచ్ 'కలర్స్ 2.0'ను విశాఖపట్నం గాజువాకలో శుక్రవారం ఘనంగా ప్రారంభించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన హీరోయిన్ ఈషా రెబ్బ రిబ్బన్ కట్ చేసి బ్రాంచ్‌ను ఆవిష్కరించారు. ఇది సంస్థకు చెందిన 54వ బ్రాంచ్ కావడం విశేషం. ఈ సందర్భంగా ఈషా రెబ్బ మాట్లాడుతూ, ఆధునిక జీవనశైలిలో ఆరోగ్యం, అందంపై శ్రద్ధ అత్యంత అవసరమని పేర్కొన్నారు. బరువు తగ్గడం, జుట్టు, చర్మ సమస్యలకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఆధునిక చికిత్సలను అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమన్నారు. కలర్స్ సంస్థ సేవలు ఇప్పటికే అనేక మందిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించాయని తెలిపారు. కలర్స్ హెల్త్‌కేర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెంకట శివాజీ కూన మాట్లాడుతూ, గాజువాకలో బ్రాంచ్ ప్రారంభించడం తమకు ఆనందంగా ఉందన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా సేవలను అప్‌డేట్ చేస్తూ 'కలర్స్ 2.0' రూపంలో అత్యాధునిక సాంకేతికతను ప్రజలకు అందిస్తున్నామని చెప్పారు. యూఎస్ ఎఫ్‌డీఏ ఆమోదం పొందిన టెక్నాలజీతో అధిక బరువు, హెయిర్, స్కిన్ సమస్యలకు అంతర్జాతీయ స్థాయి చికిత్సలను అందిస్తున్నామని వివరించారు. మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ విజయ్ కృష్ణ మాట్లాడుతూ, గాజువాక ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ సెంటర్‌ను ఏర్పాటు చేశామని తెలిపారు. రెండు దశాబ్దాలకు పైగా అనుభవంతో నమ్మకాన్ని సంపాదించిన కలర్స్, ఇప్పుడు మరింత ఆధునిక సేవలను అందించడానికి సిద్ధంగా ఉందన్నారు. ఆరోగ్యంగా, అందంగా ఉండాలనుకునే ప్రతి ఒక్కరికీ తమ సేవలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఆపరేషన్స్ డైరెక్టర్ కృష్ణంరాజు మాట్లాడుతూ, కలర్స్‌ను ఉత్తమ వెల్నెస్ క్లినిక్‌గా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని తెలిపారు. బరువు తగ్గడం, ఆరోగ్య సంరక్షణ, అందం పరిరక్షణలో ప్రత్యేక సేవలను అందిస్తున్నామని చెప్పారు. దేశవ్యాప్తంగా 51 మంది డెర్మటాలజిస్టులతో సేవలు అందిస్తున్న ఏకైక వెల్నెస్ సంస్థగా కలర్స్ ప్రత్యేకత సాధించిందని అన్నారు. 5ఎం మీడియా జైదీవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో యువత పాల్గొన్నారు.

# నమస్కారం పత్రిక సంపాదకులకు మన జర్నలిస్ట్ మిత్రుడు రత్నం గారి వార్త ఫోటో తో పెట్టగలరు.




**విశాఖపట్నం, మార్చి 20 ( మనం న్యూస్ ) :** సమస్త జీవరాశినీ కాపాడే బాధ్యత మానవాళిదే అని కాకినాడ డిఎఫ్ఓ ఎన్, రామచంద్ర రావు పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం కాకినాడ లోని శ్రీ విద్యా కాలనీ లోని ఎకొ ప్లాంట్ నర్సరీ అండ్ గార్డెన్ మార్ట్, విశాఖ కు చెందిన గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ ల నేతృత్వంలో ప్రపంచ పిచ్చుకల పరిరక్షణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశుపక్ష్యాదుల కోసం వేసవిలో నీరు అందుబాటులో ఉంచండి అని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ ప్రకృతి తో మమేకమై జీవించుదాం అన్నారు. ప్రతి పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలకు తప్పకుండా తాను సహకారం అందిస్తాం అన్నారు. స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ డైరెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ సమస్త జీవరాశినీ కాపాడటమే మానవత్వం అన్నారు. జీవజాతులు లో ఏది అంతరించినా మానవాళికి పెనునష్టం జరుగుతుంది అన్నారు. జెఎన్ టియుకె విశ్రాంత ఉపకులపతి కెవిజి మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రకృతివనరుల పరిరక్షణకు ప్రకృతి కార్యశాలలు నిర్వహించడం అవసరం అన్నారు. హరిత వందనాలు తెలియజేస్తూ పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేయాలి అని పిలుపునిచ్చారు. పక్షి ప్రేమికులు కె మృత్యుంజయ రావు మాట్లాడుతూ భూమి మీద ఏ జీవికూడా అంతరించరాదన్నారు. వలస పక్షుల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉదయం ముందుగా బియ్యం పిండి తో మహిళలు ముగ్గులు వేసారు, ధాన్యం కంకులతో కుచ్చులు తయారీ విధానం గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ ప్రతినిధి రాజేశ్వరి మహిళలకు నేర్పారు. పలువురు మహిళలు పిచ్చుకల తో ఉన్న దుస్తులు ధరించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లయ్స్ కార్పోరేషన్ డైరెక్టర్ కడలి ఈశ్వరి, ఎపి నర్సరీ గ్రోయర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆకుల చలపతి రావు, ఎకొ ప్లాంట్ నర్సరీ అండ్ గార్డెన్ మార్ట్ ప్రతినిధి బి రామారావు, పర్యావరణ ప్రేమికులు బాలాజీ కిషోర్, మేంగొ మేన్ అప్పాజీ, గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం, లైన్స్ క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆర్సిలర్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ప్లాంట్ భూమి పూజ




**ఒకటి తరువాయి**

**నక్కపల్లి ( మనం న్యూస్ ) మార్చి 20 :** నక్కపల్లి మండలం, చందనాడ గ్రామంలోని తమ్మయ్యపేట వద్ద ఈ నెల 23న జరగనున్న ప్రతిష్టాత్మక ఆర్సిలర్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ప్లాంట్ భూమి పూజ కార్యక్రమానికి సంబంధించి భద్రతా ఏర్పాట్లను పోలీస్ యంత్రాంగం ముమ్మరం చేసింది. శుక్రవారం సాయంత్రం విశాఖపట్నం రేంజ్ ఐజీ గోపినాథ్ జట్టి, అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, క్షేత్రస్థాయిలో పర్యటించి, ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కేంద్ర, రాష్ట్ర మంత్రులు హాజరవుతున్న నేపథ్యంలో అత్యున్నత స్థాయి భద్రత ప్రోటోకాల్‌ను అమలు చేయాలని ఆదేశించారు. సభా ప్రాంగణం, హెలిప్యాడ్ నిర్మాణం, బారికేడింగ్ పనులు మరియు వాహనాల పార్కింగ్ స్థలాలను ఐజీ క్షుణ్ణంగా పరిశీలించారు. జాతీయ రహదారిపై ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా, కార్యక్రమానికి వచ్చే వాహనాల కోసం ప్రత్యేక ట్రాఫిక్ ప్లాన్ రూపొందించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డ్రోన్ కెమెరాలు మరియు నిఘా విభాగాల సమన్వయంతో ముందస్తు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ?"రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధి లో కీలకమైన ఈ ప్రాజెక్టు శంకుస్థాపన కార్యక్రమం అత్యంత క్రమశిక్షణతో, ప్రశాంతంగా జరిగేలా అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలిగోపినాథ్ జట్టి, (విశాఖ రేంజ్ ఐజీ)? ఈ పర్యవేక్షణలో జిల్లా అదనపు ఎస్పీలు ఎం.దేవ ప్రసాద్, ఎల్.మోహన రావు, ఎస్.బి డీఎస్పీ జి.ఆర్.ఆర్.మోహన్, నర్సీపట్నం డీఎస్పీ పి.శ్రీనివాసరావు, డీఎస్పీలు ఎం.శ్రావణి, వి.విష్ణు స్వరూప్,సిఐలు బాల సూర్యారావు, మురళి ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.